జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

NEWS IS RIGHT

https://prajapalana.com/epaper.php




సంపుటి 14 సంచిక 309 విశాఖపట్నం | శనివారం 25 జులై 2021 | 8 పేజీలు | వెల : 5.00



## చంద్రబాబు తన ఎంపీలతో రాజీనామా చేయించాలి

**వైఎస్సార్సీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి**

అమరావతి: 'రాజీనామాలకు మేము రెడీ రెడీ అనడమే తప్ప.. టీడీపీ రాజీనామా చేసేది లేదని' వైఎస్సార్సీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి ఎద్దేవా చేశారు. శనివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, చంద్రబాబు తన ఎంపీలతో రాజీనామా చేయించాలని డిమాండ్ చేశారు. "గతంలో ప్రత్యేక హోదా కోసం మా ఎంపీలు రాజీనామాలు చేశారు. టీడీపీ హయాంలో 100 మందికి పైగా సలహాదారులు ఉన్నారు. కన్సల్టెన్సీ పేరుతో మారో 200 మందిని నియమించారు. అధికారాన్ని దుర్వినియోగం చేసింది చంద్రబాబు" అంటూ సజ్జల దుయ్యబట్టారు. పరకాల, కుటుంబరావు రాజకీయాలు తప్ప వేరే ఏమి మాట్లాడలేదని ఆయన గుర్తు చేశారు."మేము ముందు నుండి రాజకీయంగా ఉన్నాం. నేను పార్టీ ప్రధాన కార్యదర్శి గా ఉన్నా. అమరావతిలో ఎలాంటి భూ కుంభకోణం జరిగిందో ప్రజలకి తెలుసు. అమరావతి అంటేనే పెద్ద రియల్ ఎస్టేట్ కుంభకోణం. సాంకేతిక అంశాల వల్ల కోర్టు రిజెక్టు చేసి ఉండొచ్చు. అమరావతిలో ఇంకా చాలా అవకతవకలు ఉన్నాయి. ఏదొక కేసులో నిజాలు బయటకి వస్తాయి. పేరు ఇన్‌సైడ్ ట్రేడింగ్ కాకపోవచ్చు. తప్పు చేసిన వాళ్ళు తప్పించుకోలేరు. విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం మా ఎంపీలు పార్లమెంట్‌లో పోరాటం చేస్తున్నారు. రాష్ట్రం కోరుతున్న డిమాండ్ విషయంలో కేంద్రం సానుకూలంగా ఉంటుందని ఆశిస్తున్నామని'' సజ్జల అన్నారు. రఘురామకృష్ణం రాజు కేసులో సీఐడీ ప్రస్తావించిన విషయం నిజం అని ప్రజలకి తెలుసునని, స్క్రీన్‌పై రఘురామ ఉంటే, ఆఫ్ స్క్రీన్ పై చంద్రబాబు, లోకేష్ ఉన్నారని ఆయన మండిపడ్డారు. కులాలు, మతాల మధ్య గొడవలు పెట్టడానికి కుట్ర చేశారని, ఆర్థిక లావాదేవీలు జరిగినట్టు కూడా ఆధారాలు ఉన్నాయన్నారు. న్యాయమూర్తులపై కూడా కామెంట్లు చేశారని తెలుస్తోందని, కోర్టులు సుమోటోగా తీసుకుని విచారించాలని సజ్జల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు.

# మీరాబాయి చానుకు జగన్ అభినందనలు

అమరావతి,జులై 24, ప్రజాపాలన ప్రతినిధి: టోక్యో ఒలింపిక్స్‌లో భారత్ బోణీ కొట్టిన విషయం తెలిసిందే. భారత స్టార్ వెయిట్ లిఫ్టర్ మీరాబాయి చాను శనివారం వీరోచిత ప్రదర్శనతో రజత పతకాన్ని సాధించింది. 49 కిలోల వెయిట్ లిఫ్టింగ్ విభాగంతో రజత పతకం సాధించిన తొలి భారతీయ మహిళగా మీరాబాయి చరిత్ర సృష్టించింది. కాగా భారత్‌కు పథకం సాధించిన మీరాబాయికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభినందనలు తెలిపారు. ఈ మేరకు ట్విటర్



స్పందించారు.'అద్భుతమైన ప్రదర్శన. టోక్యో 2020 ఒలింపిక్స్‌లో భారతదేశం పథకం సాధించడం చాలా ఆనందంగా ఉంది. 49 కిలోల వెయిట్ లిఫ్టింగ్ విభాగంలో రజత పతకం సాధించినందుకు మీరాబాయి చానుకి హృదయపూర్వక అభినందనలు' అని ట్వీట్ చేశారు. కాగా కరణం మల్లీశ్వరి తర్వాత ఒలింపిక్స్ వెయిట్ లిఫ్టింగ్ విభాగంలో పథకాన్ని గెలుచుకున్న రెండో భారతీయ మహిళగా మీరాబాయి చరిత్ర సృష్టించింది.

ఒలింపిక్స్ 49 కేజీల విభాగంలో మొత్తం మీద 202 కేజీలు ఎత్తిన మీరాబాయి.. స్వర్ణం కోసం జరిగిన మూడో అటెంప్ట్‌లో మాత్రం విఫలమైంది. క్లీన్ అండ్ జెర్క్‌లో 117 కేజీలు ఎత్తే క్రమంలో తడబడింది. అయితేనేం రజతం ద్వారా భారత్ పతకాల బోణీని తెరిచిన తొలి వ్యక్తిగా నిలిచింది.




## శ్రీశైలం జలాశయానికి భారీగా వరద నీరు

కర్నూలు పశ్చిమగోదావరి:జులై 24, ప్రజాపాలన ప్రతినిధి: ఎగువన కురుస్తోన్న భారీ వర్షాలు కారణంగా శ్రీశైలం జలాశయానికి భారీగా వరద పోటెత్తుతోంది. ఇన్ ఫ్లో3,70,817 క్యూసెక్కులు ఉండగా, ఔట్ ఫ్లో 25,427 క్యూసెక్కులకు చేరింది. ప్రస్తుత నీటి మట్టం 855.60 అడుగులు, పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులకు చేరింది. పూర్తి స్థాయి నీటి నిల్వ 215.807 టీఎంసీలు కాగా, ప్రస్తుత నీటి నిల్వ 93.5810 టీఎంసీలుగా ఉంది. నాగార్జున సాగర్‌కు వరద ప్రవాహం కొనసాగుతోంది. 24,082 క్యూసెక్కుల వరదనీరు ప్రాజెక్టులోకి చేరుతుంది. 4,840 క్యూసెక్కుల నీటిని దిగువకు వదలుతున్నారు. ప్రాజెక్ట్ గరిష్ట సామర్థ్యం 590 అడుగులు కాగా, 536 అడుగుల మేర నీరు చేరింది. పశ్చిమ గోదావరి జిల్లా పోలవరం గోదావరి ఉధృతి మరింత పెరిగింది. కాఫర్ డ్యామ్ వద్ద 33 మీటర్లకు వరదనీరు చేరింది. తూర్పుగోదావరి జిల్లా ధవళేశ్వరం కాటన్ బ్యారేజ్ వద్ద గోదావరిలో నీటిమట్టం భారీగా పెరిగింది. 4 లక్షల 62 వేల క్యూసెక్కుల నీరు సముద్రంలోకి విడుదల చేశారు.

## 'జ్ఞాన'మే పూర్ణిమ... అదే పూర్ణత్వం..: నరేంద్ర మోదీ

న్యూఢిల్లీ,జులై 24, ప్రజాపాలన ప్రతినిధి: దేశ ప్రజలందరికీ ప్రధాని నరేంద్ర మోదీ గురు పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే దమ్మచక్ర దినోత్సవ శుభాకాంక్షలు కూడా తెలిపారు. ఎక్కడైతే జ్ఞానం ఉంటుందో అక్కడే పూర్ణిమ ఉంటుందన్నారు. అదే పూర్ణత్వమని, జ్ఞానం సంస్కారానికి ప్రతీక అని అన్నారు. కరోనా నుంచి మానవాళి బయటపడడానికి బుద్ధుడి బోధనలు ఎంతో ఉపకరిస్తాయని పేర్కొన్నారు. "ప్రపంచ జ్ఞానం మొత్తాన్ని బుద్ధుడు తన శిష్యులకు సారానాథ్‌లో బోధించారు. దుఃఖం, దాని మూలాల గురించి కూడా చెప్పారు. దుఃఖం నివారనా మార్గాలను కూడా ప్రబోధించారు" అని మోదీ వివరించారు. కరోనా మహమ్మారి నడుస్తున్న ఈ చీకటి యుగంలో బుద్ధుడి బోధనలు మానవాళికి మార్గనిర్దేశనం చేయగలవని, భారత్ బుద్ధుడి మార్గంలో పయనిస్తూ, కరోనా నివారణార్థం ఇతర దేశాలతో కూడా చేతులు కలిపి పనిచేస్తోందని మోదీ వివరించారు.



## గ్రంధాలయ చైర్మన్‌ల నియామకంపై హైకోర్టు


అమరావతి: ఏపీ గ్రంధాలయ రాష్ట్ర చైర్మన్, జిల్లా చైర్మన్‌ల నియామకంపై హైకోర్టు స్టేటస్ కో ఇచ్చింది. గడువు ఉండగనే తమను పదవి నుంచి తొలగించారని పిటిషనర్ పేర్కొన్నారు. టీడీపీ ప్రభుత్వంలో నియామకం పొందిన గ్రంధాలయ రాష్ట్ర చైర్మన్ రాజు మాస్టారు హైకోర్టును ఆశ్రయించారు. 12 జిల్లాల గ్రంధాలయ చైర్మన్‌లు తొలగింపు అక్రమమని, గ్రంధాలయ చైర్మన్‌లుగా కొనసాగించాలని హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది.



హైకోర్టు తీర్పును అమలు చేయకపోవడంతో కోర్టు ధిక్కరణ కింద ప్రభుత్వంపై పిటిషన్ వేయడంతో గ్రంధాలయ చైర్మన్లు తొలగింపబడ్డారని పిటిషనర్ పేర్కొన్నారు. గ్రంధాలయ చైర్మన్ల నియామకంపై హైకోర్టు స్టేటస్‌కో ఇచ్చింది. ఏపీ స్కూల్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ, డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ లైబ్రరీస్‌కు హైకోర్టు నోటీసులు జారీ చేసింది.

## దేశాభివృద్ధి కోసం పన్ను చెల్లింపుదారుల కర్తవ్య దీక్ష : నిర్మల సీతారామన్

న్యూఢిల్లీ,జులై 24, ప్రజాపాలన ప్రతినిధి: కర్తవ్యబద్ధంగా తమ వాటా పన్నులను చెల్లిస్తున్నవారు గుర్తింపు పొందేందుకు అర్హులేనని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ అన్నారు. వివిధ సంస్కరణలను విజయవంతంగా అమలు చేస్తున్నందుకు ఆదాయపు పన్ను శాఖను ప్రశంసించారు. 161వ ఇన్‌కం ట్యాక్స్ డే సందర్భంగా శనివారం ఆమె ఆదాయపు పన్ను శాఖకు ఓ సందేశాన్ని ఇచ్చారు. వివిధ ప్రక్రియలు, విధానాలను సరళతరం చేయడం కోసం కృషి చేస్తున్నందుకు, కార్యకలాపాలను న్యాయంగా, ఇబ్బందులు లేకుండా, పారదర్శకంగా నిర్వహిస్తున్నందుకు ఆదాయపు పన్ను శాఖను అభినందించారు. నిజాయితీపరులైన పన్ను చెల్లింపుదారులు తమ వంతు పన్నులను కర్తవ్యబద్ధతతో చెల్లిస్తున్నారన్నారు. దేశ అభివృద్ధి కోసం తమ వంతు కృషి చేస్తున్న పన్ను చెల్లింపుదారులు గుర్తింపు పొందేందుకు అర్హులని తెలిపారు. కోవిడ్-19 మహమ్మారి కారణంగా ఇబ్బందులు



ఎదురవుతున్నప్పటికీ నిజాయితీపరులైన పన్ను చెల్లింపుదారులు తమ కర్తవ్యాన్ని నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు.

## సత్తా లేదనడానికి ఇదే నిదర్శనం :రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ,జులై 24, ప్రజాపాలన ప్రతినిధి: కోవిడ్-19 వ్యాక్సినేషన్ గడువుపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వ స్పందనను కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తీవ్రంగా దుయ్యబట్టారు. మోదీ ప్రభుత్వానికి సత్తా లేదనడానికి, వెన్నెముక లేదనడానికి ఇదే నిదర్శనమని చెప్పారు. దేశంలో టీకాకరణ కార్యక్రమం పూర్తి కావడంపై కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో స్పందించిన తీరును తప్పుబట్టారు. రాహుల్ గాంధీ శనివారం ఇచ్చిన ఓ ట్వీట్‌లో, ప్రజల జీవితాలు ప్రమాదకర స్థితిలో ఉన్నాయన్నారు. భారత ప్రభుత్వం ప్రజలకు టీకాలు ఇవ్వడానికి గడువు ఏమీ లేదని చెప్తోందన్నారు. సత్తా, వెన్నెముక లేవనడానికి ఇదే నిదర్శనమని పేర్కొన్నారు. వ్యాక్సిన్లు ఎక్కడ? అని నిలదీశారు. ఈ ట్వీట్‌కు ఓ వార్తా కథనాన్ని జత చేశారు. దేశవ్యాప్తంగా కోవిడ్-19 వ్యాక్సినేషన్ పూర్తికావడానికి నిర్దిష్టమైన గడువు ఏదీ లేదని కేంద్ర ప్రభుత్వం పార్లమెంటుకు చెప్పినట్లు ఈ కథనంలో ఉంది. కోవిడ్-19 టీకాకరణ పూర్తి కావడానికి సంబంధించిన వివరాలను మోదీ ప్రభుత్వం శుక్రవారం లోక్‌సభకు తెలిపింది. ఈ మహమ్మారి స్వభావం మారుతోందని, అందువల్ల టీకాకరణ కార్యక్రమం పూర్తయ్యే గడువును నిర్దిష్టంగా సూచించడం సాధ్యం కాదని తెలిపింది. అయితే 18 సంవత్సరాలు లేదా అంతకన్నా ఎక్కువ వయసుగలవారికి ఈ ఏడాది డిసెంబరునాటికి వ్యాక్సినేషన్ పూర్తవుతుందని ఆశిస్తున్నట్లు తెలిపింది. కోవిడ్ వ్యాక్సినేషన్ వేగంగా జరుగుతున్న దేశాల్లో భారత దేశం కూడా ఉందని తెలిపింది.

PAY BACK TO SOCIETY · SNEHA CLUB | SNEHA MACS

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

# పీఎంజీకేవై కింద ఉచిత బియ్యాన్ని పంపిణీ..

# 32.38 లక్షల కార్డుదారులకు పంపిణీ పూర్తి

**రాష్ట్రంలో రేషన్ డీలర్ల ద్వారా చేస్తున్నాం**
**21.82 శాతం కార్డులకు నిత్యావసరాలను అందించాం**
**రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని**




గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి జూలై 24: రాష్ట్రంలో రేషన్ డీలర్ల ద్వారా పీఎంజీకేవై కింద ఈ నెల 15 వ తేదీ నుండి ఉచితంగా బియ్యాన్ని పంపిణీ చేస్తున్నట్టు రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) చెప్పారు. శనివారం కృష్ణాజిల్లా గుడివాడలో మంత్రి కొడాలి నాని విలేఖర్లతో మాట్లాడారు. రాష్ట్రంలో మొత్తం ఒక కోటి 48 లక్షల 17 వేల 365 బియ్యం కార్డులు ఉన్నాయని, ఈ కార్డుల్లోని ఒక్కో కుటుంబ సభ్యుడికి 5 కేజీలు చొప్పున బియ్యాన్ని ఉచితంగా అందజేయడం జరుగుతోందన్నారు. ఇదిలా ఉండగా కర్నూలు జిల్లాలో మొత్తం 12 లక్షల 23 వేల 898 బియ్యం కార్డులు ఉండగా ఇప్పటి వరకు 3 లక్షల 17 వేల 755 కార్డులకు ఉచితంగా బియ్యాన్ని సరఫరా చేశామని తెలిపారు. అలాగే ప్రకాశం జిల్లాలో మొత్తం 10 లక్షల 03 వేల 280 బియ్యం కార్డులు ఉండగా ఇప్పటి వరకు 2 లక్షల 47 వేల 276 కార్డులకు, పశ్చిమగోదావరి జిల్లాలో మొత్తం 12 లక్షల 47 వేల 805 బియ్యం కార్డులు ఉండగా ఇప్పటి వరకు 3 లక్షల 11 వేల 585 కార్డులకు, వైఎస్సార్ కడప జిల్లాలో మొత్తం 8 లక్షల 19 వేల 700 బియ్యం కార్డులు ఉండగా ఇప్పటి వరకు ఒక లక్షా 35 వేల 715 కార్డులకు, చిత్తూరు జిల్లాలో మొత్తం 11 లక్షల 63 వేల 677 బియ్యం కార్డులు ఉండగా ఇప్పటి వరకు 2 లక్షల 21 వేల 526 కార్డులకు, విశాఖపట్నం జిల్లాలో మొత్తం 12 లక్షల 78 వేల 952 బియ్యం కార్డులు ఉండగా ఇప్పటి వరకు 3 లక్షల 47 వేల 809 కార్డులకు, విజయనగరం జిల్లాలో మొత్తం 6 లక్షల 99 వేల 230 బియ్యం కార్డులు ఉండగా ఇప్పటి వరకు ఒక లక్షా 91 వేల 649 కార్డులకు, అనంతపూర్ జిల్లాలో మొత్తం 12 లక్షల 27 వేల 338 బియ్యం కార్డులు ఉండగా ఇప్పటి వరకు ఒక లక్షా 95 వేల 441 కార్డులకు, గుంటూరు జిల్లాలో మొత్తం 14 లక్షల 87 వేల 930 బియ్యం కార్డులు ఉండగా ఇప్పటి వరకు 2 లక్షల 88 వేల 154 కార్డులకు, తూర్పుగోదావరి జిల్లాలో మొత్తం 16 లక్షల 50 వేల 540 బియ్యం కార్డులు ఉండగా ఇప్పటి వరకు 3 లక్షల 59 వేల 713 కార్డులకు, కృష్ణాజిల్లాలో మొత్తం 13 లక్షల 05 వేల 118 బియ్యం కార్డులు ఉండగా ఇప్పటి వరకు 2 లక్షల 69 వేల 390 కార్డులకు, శ్రీకాకుళం జిల్లాలో మొత్తం 8 లక్షల 17 వేల 055 బియ్యం కార్డులు ఉండగా ఇప్పటి వరకు ఒక లక్షా 19 వేల 334 కార్డులకు, నెల్లూరు జిల్లాలో మొత్తం 8 లక్షల 92 వేల 842 బియ్యం కార్డులు ఉండగా ఇప్పటి వరకు 2 లక్షల 27 వేల 738 కార్డులకు ఉచితంగా బియ్యాన్ని పంపిణీ ప్రక్రియ పూర్తయినట్టు మంత్రి కొడాలి నాని తెలిపారు




## అసమానతలపై గళమెత్తిన జాషువా-మట్టా ప్రభాత్ కుమార్

విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: సమాజంలో అట్టడుగు వర్గాలపై జరుగుతున్న అసమానతలను ప్రశ్నించిన విశ్వనరుడు జాషువా అని గుఱ్ఱం జాషువా సాహిత్య వేదిక అధ్యక్షులు డా మట్టా ప్రభాత్ కుమార్ అన్నారు. ముందుగా జసువా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. విరసం రాష్ట్ర అధ్యక్షులు అరసవిల్లి కృష్ణ మాట్లాడుతూ సమాజంలో అగ్రవర్ణాల ఆధిపత్యం క్రింద నలిగిపోతున్న నిమ్నవర్గాల ప్రజల గొంతుగా తన కాలాన్ని జులిపించిన మహాయోధుడు జాషువా అన్నారు. సామాజిక సాధికార కమిటీ అధ్యక్షులు కాంద్రు సుదాకర్ మాట్లాడుతూ కులసమాజం పట్ల వివక్షకు వెతిరేకంగా పోరాటం జరిపిన విశ్వనరుడు జాషువా అన్నారు. ఈకార్యక్రమంలో గండి అగస్టీన్. శ్యాం ప్రసాద్. కందుల చిట్టిబాబు. జాన్ పాల్. మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## వీరులపాడు మండలం జుజ్జూరులో ఉద్రిక్తత

**అరెస్టులను అడ్డుకున్న తెదేపా కార్యకర్తలు**



వీరులపాడు రూరల్ జుజ్జూరు 24 జూలై ప్రజా పాలన ఇటీవల కురిసిన వర్షాలకు జుజ్జూరు గ్రామంలో రోడ్డు మొత్తం గుంతల మయంగా మారినాయి వీటిని తెలు గుదేశం నేతలు పరిశీలించడానికి వెళ్ళిన క్రమంలో టీ డీపీ నేతలను పోలీసులుఅడ్డుకుని అరెస్ట్, చేసినా రుఅరెస్టయినవారిలో దేవినేని ఉమామహేశ్వర రావు , నెట్టెం రఘురాం, శ్రీరాం తాతయ్య తంగిరాల సౌమ్య శావల దేవదత్ తదితరులుఉన్నారు పోలీసులు వారినితీసుకెళ్లకుండా అడ్డుకున్న టీడీపీ కార్యకర్తలు ఈ లో పు అక్కడికి చేరుకున్న వైసీపీ కార్యకర్తలు – టీడీపీ నేతలు గో బ్యాక్ అంటూ నినాదాలు – టీడీపీ నేతలపై పేడ, మట్టి విసిరిన వైసీపీ కార్యకర్తలు – తేదేపా నేతలను చందర్లపాడు పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు సమాచారం.

## ప్రతి పేదవానికి "ప్రధానమంత్రి గారీబ్ కళ్యాణ యోజన"

**ఉచిత ఐదు కేజీలు బియ్యం లేదా గోధుమలు**
**౧బిజెపి ఎస్సీ మోర్చా కోనసీమ జోనల్ ఇంచార్జ్ లక్ష్మణ్ మేకల**




తాడేపల్లి, ప్రజాపాలన ప్రతినిధి: "ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ యోజన" పథకం కింద ప్రతి పేదవాడికి ఉచిత రేషన్ అందించే ప్రక్రియ సక్రమంగా జరిగేలా చూడాలి అని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ సోము వీర్రాజు ఆదేశాల మేరకు గ్రామంలో చౌక డిపోని పరిశీలించిన ఆంధ్రప్రదేశ్ బిజెపి ఎస్సీ మోర్చా కోనసీమ జోనల్ ఇంచార్జ్ మేకల లక్ష్మణ్ (జాన్ బాబు). ఈ సందర్భంగా ఆయన పత్రికా విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెల్లరేషన్ కార్డు కలిగిన మధ్య తరగతి కుటుంబాలకు ఒక్కొక్కరికి ఐదు కేజీల చొప్పున ఉచితంగా బియ్యం లేదా గోధుమలు కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్రమోడీ సహకారంతో "ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ యోజన" పథకం ద్వారా అన్ని చౌక డిపోల వద్ద పేదప్రజలకు రేషన్ పంపిణీ కార్యక్రమం జరుగుతుందని కరోనా మహమ్మారి విజృంభిస్తున్న సమయంలో పేద ప్రజలు ఆకలితో అలమటించ కూడదని ప్రధాని నరేంద్ర మోడీ తీసుకున్న సంచలనాత్మకమైన నిర్ణయాలు దేశ ప్రజల అభ్యున్నతికి తోడ్పడుతున్నాయని, పేద ప్రజలకు ఉచిత రేషన్ "గరీబ్ కళ్యాణ్ యోజన పథకం" కింద పేద మధ్యతరగతి కుటుంబ ప్రజలకు ఒక్కొక్కరికి ఐదు కేజీల చొప్పున ఉచిత బియ్యం లేదా గోధుములు ఇవ్వటం పట్ల భారత ప్రధాని నరేంద్ర మోడీ పై దేశ ప్రజలుకు అత్యంత విశ్వాసం అభిమానం పెరిగిందని అన్నారు. కరోనా కష్టకాలంలో మోడీ అందిస్తున్న ఉచిత బియ్యం లేదా గోధుమలను తమ గ్రామంలోని చౌక డిపోల వద్ద రేషన్ పొందాలని మధ్యతరగతి తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కళ్ళు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా గరీబ్ కళ్యాణ్ యోజన లాంటి మరెన్నో పథకాలను ప్రవేశపెట్టి పేద ప్రజలకు బాసటగా నిలిచిన భారత ప్రధాని నరేంద్రమోడీకి కృతజ్ఞతలు తెలియజేశారు.

## మంత్రి కొడాలి నాని సమక్షంలో ఘనంగా మెరుగుమాల కాళి పుట్టినరోజు వేడుకలు



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి జూలై 24: రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత మెరుగుమాల కాళి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం రాత్రి కృష్ణాజిల్లా గుడివాడ పట్టణం రాజేంద్రనగర్లో మెరుగుమాల కాళితో మంత్రి కొడాలి నాని కేక్ ను కట్ చేయించి తినిపించారు. పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ పార్టీ నేత మెరుగుమాల కాళి పుట్టినరోజు వేడుకలు పట్టణంలో ఘనంగా జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో విలసిల్లాలని దేవుని ప్రార్థించారు. పార్టీ నేత అద్దేపల్లి పురుషోత్తం మాట్లాడుతూ మంత్రి కొడాలి నాని సమక్షంలో పుట్టినరోజు వేడుకలను జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అలాగే పట్టణానికి చెందిన మరో నేత బర్నబాస్ పుట్టినరోజు వేడుకలు కూడా ఘనంగా జరిగాయి. మంత్రి కొడాలి నాని బర్నబాస్ తో కేకును కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కాగా మెరుగుమాల కాళి పుట్టినరోజు వేడుకలు గుడివాడ పట్టణంలోని చిన్న కార్ల స్టాండ్, కార్మికనగర్, ముగ్గుబజార్, ముబారక్ సెంటర్ తదితర ప్రాంతాల్లో పెద్దఎత్తున అభిమానుల సమక్షంలో మెరుగుమాల కాళి ఘనంగా జరుపుకున్నారు. ఆయా ప్రాంతాల్లో కేక్ కట్ చేసి అభిమానులకు పంచారు.

## గురు పౌర్ణమి సందర్భంగా సాయి బాబా కు ప్రత్యేక పూజలు



కంచికచర్ల జూలై 24(ప్రజాపాలన) మండల పరిధిలో ని పరిటాల గ్రామంలో సాయి బాబా ఆలయంలో గు రు పూర్ణిమి పురస్కరించుకొని శనివారం తెల్లవారు జామున నుండే సాయి బాబాకి పంచామృతాలతో అ భిషేకాలు అర్చనలు ప్రత్యేక పూజలు, విశేష అలంకర ణలు నిర్వహించారు భక్తులు పెద్ద సంఖ్యలో కోరోనా నియమాలను పాటిస్తూ బాబా ని దర్శించుకున్నారు ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ఏకాంబరే శ్వర శర్మ మాట్లాడుతూ ఆషాఢ శుద్ధ పౌర్ణమిని గురు పూర్ణిమ లేదా వ్యాస పూర్ణిమ అని అంటారని, ఈ రోజున వ్యాస మహర్షి జన్మతిథి కావున మహాపర్వ దినంగా అనాది కాలం నుండి భావిస్తున్నారని అన్నారు. అజ్ఞానాంధకారాన్ని తొలిగించే గురువు సాక్షాత్తు బ్రహ్మ అనడంలో సందేహం లేదని, గురు పూర్ణిమ పు రస్కరించుకొని గురువులను స్మరించడం వల్ల త్రిమూ ర్తులను పూజించిన పుణ్యఫలం లభిస్తుందని,ఆది గు రువైన మహా శివుడు ఆషాడ పౌర్ణమి నాడు సప్తర్షుల కు జ్ఞానబోధ చేశాడని శివపురాణం చెబుతున్నార న్నారు, దత్తాత్రేయుడు తన శిష్యులకు జ్ఞానబోధ చే సిన రోజుగా దత్తాచరిత్ర చెబుతుందన్నారు. ఈ పు ణ్య విశేషాలను పురస్కరించుకుని ఆషాడ పౌర్ణమి నాడు గురు పూర్ణిమగా,వ్యాస పుర్ణిమగా జరుపుకుం టారని ఆలయ అర్చకులు ఏకాంబరేశ్వర శర్మ తెలి యజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.


## కేసులు నమోదు చేయడం లేదు...

## అవగాహన పెంచు తున్నాం- కలెక్టర్ జె నివాస్



విజయవాడ 24జులైప్రజాపాలన:కరోన థర్డ్ వేవ్ హె చ్చరికలు మేరకు పలుమార్లు ఆటోడ్రైవర్లకు ప్రజలకు క్షేత్రస్థాయిలో డిటిసి ఆధ్వర్యంలో తనిఖీల ద్వారా అ వగాహన కల్పిస్తున్నామని కలెక్టర్ జె నివాస్ తెలిపారు. జిల్లా కలెక్టర్ జె నివాస్ ఆదేశాల మేరకు జిల్లా వ్యా ప్తంగా శనివారంనాడు ఆర్టీఏ అధికారులు ప్రత్యేక త నిఖీలు చేపట్టడం జరిగింది. ఈ తనిఖీల్లో భాగంగా చే పట్టిన వివరాలను స్థానిక డిటిసి కార్యాలయం నుండి విడుదల చేశారు. ఈ సందర్భంగా డిటిసి యం పు రేం ద్ర మాట్లాడుతూ కరోన వ్యాధి నివారణలోమాస్కులు ధరించడం, సామాజిక దూరం పాటించడం వంటివి ప లుమార్లుతనిఖీల ద్వారా అవగాహన కార్యక్రమాలు చెయ్యడం జరిగిందని, కానీ కొంతమంది డ్రైవర్లలో మార్పు రావడం లేదన్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వం జారీచేసిన మార్గదర్శకాలను పాటించినప్పుడే కరోన బారిన పడకుండా ఉండగలుగుతారని అయన తెలి పారు. కోవిడ్ నిబంధనలు పాటించని డ్రైవర్లకు మ రెంత అవగాహన పెంచేందుకు జిల్లా వ్యాప్తంగా 18 బృందాలను ఏర్పాటుచేసి ప్రత్యేక తనిఖీలను చేపట్ట డం జరిగిందన్నారు. నగరంలో బందర్ రోడ్డు, బెంజ్ సర్కిల్, ఆటోనగర్, సత్యనారాయణపురం, సింగినగ ర్, ఏలూరు రోడ్డు, రామవరప్పాడు జంక్షన్, పోరంకి, పెనమలూరులలో 9 బృందాలతో విస్తృత తనిఖీలను నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా జి ల్లా వ్యాప్తంగా 164 ఆటోలను నిర్బంధించి అదేనంలో ఉంచుకొని, ఆటో డ్రైవర్లకు యజమానులకు కోవిడ్ నిబంధనలపై అవగాహన కల్పించి నిర్బంధించిన ఆ టోలను సాయంకాలం విడుదల చేయడం జరిగింద న్నారు. మార్గదర్శకాలు అధిగమించిన ఆటోడ్రైవర్ల లు మాస్కు ధరించకపోవడం ఎక్కువ మంది ప్రయా ణికులను ఆటోలలో ఎక్కించుకోవడం వంటివి ప రో క్షంగా కరోన వ్యాధి వ్యాప్తి చెందడానికి దోహదం చే సినట్లేనని చెప్పడం జరిగిందన్నారు. ఎట్టి పరిస్థితు ల్లోనూ మాస్కు ధరించని ప్రయాణికులను వాహనా లలో ఎక్కించవద్దని సూచించామన్నారు. ప్రభుత్వం మార్గదర్శకాలు మీరు పాటించడమే కాకుండా ఇతరు లు కూడా మార్గదర్శకాలు పాటించేలా డ్రైవర్లు బా ధ్యతాయుతంగా ఉండాలని ఆయన తెలిపారు. ఇప్ప టికే పలు దఫాలుగా ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇ వ్వడం జరిగిందని కోవిడ్ మార్గదర్శకాల మేరకు మా స్క్ ధరించని వారిపై చర్యలు తీసుకుంటామని డి టి సి పురేంద్ర హెచ్చరించారు.

## గురుపౌర్ణమి కి పలు దేవాలయాల్లో విశేష పూజలు



ఒంగోలు కల్చరల్ జులై 24 (ప్రజా పాలన) ఒంగోలు నగరం లో శ్రీ ప్లవ నామ సంవత్సరం, దక్షిణాయనం ఆషాడ మాసం లో వచ్చే, గురు పౌర్ణమి, శనివారం పలు ఆలయాల్లో ఘనంగా నిర్వహించారు. ఒంగోలు లాయర్ పేట సాయిబాబా మందిరంలో, సొంత పేట లో షిరిడి సాయి బాబా మందిరం లో, మంగమూరు డొంక సత్యసాయి బాబా మందిరంలో, నగరంలో పలు వేద పాఠశాలలో, వ్యాస పౌర్ణమి ని ఘనంగా నిర్వహించారు. ప్రాతఃకాలమున సాయిబాబా దేవాలయాల్లో సుగంధ పరిమళ ద్రవ్యాలతో పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. ఒంగోలు రంగారాయుడు చెరువు దగ్గర శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి, ఆలయం లో వెలసివున్న, శ్రీ శ్రీ శ్రీ జగద్గురు ఆది శంకరాచార్యుల వారికి, ఉదయం అర్చక స్వాములు, రాము శర్మ, రాజేష్ భట్టాచార్య, పంచామృత అభిషేకం నిర్వహించారు , అనంతరం జగద్గురువు ఆది శంకరాచార్యుల వారిని, చక్కగా అలంకరించారు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, తీర్థప్రసాదాలు స్వీకరించి, అర్చక స్వాములు చేత వేద ఆశీర్వచనం తీసుకున్నారు. ఆలయ నిర్వాహకులు భక్తులు చేత సామాజిక దూరాన్ని, కోవిడ్ నిబంధనలను పాటిస్తూ ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## నేడు శాఖంబరి దేవి గా దర్శనం ఇవ్వనున్న శ్రీ తిరుపతమ్మ అమ్మవారు




పెనుగంచిప్రోలు24జులైప్రజాపాలనపెనుగంచిప్రోలు గ్రామంలో వేంచేసి ఉన్న అతి పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవ స్థా నం నందు ఆషాడమాసం, ఆదివారం పురస్కరిం చుకొని శాకంబరి ఉత్సవాలలో భాగంగా అమ్మవారికి స్వామి వారికి శాకాంబరి అలంకరణ చేయనున్న దేవ స్థాన అధికారులు, భక్తులు కోవిడ్ -19 నిబంధనలు పాటిస్తూ ప్రతి ఒక్కరు మాస్కులు ధరించి అమ్మవా రిని దర్శించుకోగలరు అని దేవస్థాన కార్యనిర్వహ ణాధికారి యన్.వి.యస్.యన్.మూర్తి ప్రకటన చేశా రు

## తక్షణమే బైపాస్ రోడ్ మార్గానికి మరమ్మతులు చేయాలి



జగ్గయ్యపేట25జులై(ప్రజాపాలన)గత మూడు రో జులుగా రాష్ట్రంలో అదే విధంగా జగ్గయ్యపేట పట్ట ణంలో కురిసినటువంటి భారీ వర్షాలకు స్థానిక బైపాస్ రోడ్ మార్గంలో వర్షపు నీరు ఆగి ఉండడంతో రోడ్ మార్గం గుంతలు గుంతలుగా మారి వాహన దారుల కు ఇబ్బందిగా ఏర్పడిందని త్వరితగతిన మరమ్మ తులు చేయాలని నియోజకవర్గ జనసేన నాయకులు ఈమని కిషోర్ కుమార్ పత్రికా ముఖంగా తెలియచే సారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప ట్టణ పరిధిలో ఉన్నటువంటి అనేక రకాల సిమెంట్ క ర్మాగారాలకు రవాణా కోసం కొన్ని వందల లారీలు ఈ బైపాస్ రోడ్ మార్గం మీదుగానే వెళ్తుంటాయని, ము త్యాల, వేదాద్రి, పులిచింతల వెళ్లే యాత్రికులు కూడా ఈ మార్గం మీదుగానే వెళ్లే సమయంలో వారు అనేక రకాల ఇబ్బందులకు గురి అవుతున్నారని తెలిపారు. ప్రభుత్వం చెత్త పన్ను, ఇంటి పన్ను అన్ని అనేక రకాల పన్నుల రూపంలో ప్రజలపై భారం పెడుతున్నపుడు ప్రజలకు అవసరమైన ఈ రోడ్ మార్గాన్ని ఎందుకు ప ట్టించుకోరు అని నియోజకవర్గ జనసేన పార్టీ తరు పున ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఎం యల్ ఏ మరి యు కమిషనర్ కూడా దేని మీద శ్రద్ధ పెట్టి సంబంధి త అధికారికి తెలియచేసి త్వరితగతిన ఈ బైపాస్ రో డ్ మార్గానికి మరమ్మతులు చేపించవల్సినదిగా మా అధ్యక్షుల వారి తరుపున పట్టణ జనసేన పార్టీ తరు పున కోరుచున్నాము. లేని యడల పెద్ద ఎత్తున దేని మీద పోరాటం చేస్తాం అని తెలియచేసారు. ఈ కార్య క్రమంలో త్రిశాంత్, రాం, హేమంత్, పవన్, నాగ తదిత రులు పాల్గొన్నారు.

## శ్రీదుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో

# కుటుంబ సమేతంగా మంత్రి కొడాలి నాని



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి: : రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) శనివారం కుటుంబ సమేతంగా విజయవాడ ఇంద్రకీలాద్రిలో వేంచేసి ఉన్న శ్రీదుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ముందుగా ఆలయ పాలక మండలి చైర్మన్ పైలా సోమినాయుడు, కార్యనిర్వహణాధికారి డీ భ్రమరాంబలు కుటుంబ సమేతంగా వచ్చిన మంత్రి కొడాలి నానికి ఆలయ మర్యాదలతో, పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా వేద పండితులు వేదాశీర్వచనాన్ని అందించారు. శేషవస్త్రాలతో ఘనంగా సత్కరించారు. అమ్మవారి చిత్రపటం, తీర్ధప్రసాదాలను ఆలయ చైర్మన్ సోమినాయుడు, కార్యనిర్వహణాధికారి భ్రమరాంబలు అందజేశారు. అనంతరం మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ ప్రముఖ పుణ్యక్షేత్రం ఇంద్రకీలాద్రిలోని శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం భక్తులతో కళకళలాడుతోందన్నారు. శ్రీ కనకదుర్గమ్మ వారి ఆలయంలో గత మూడు రోజులుగా శాకంబరీ ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయన్నారు. శాకంబరీ దేవి అవతారంలో ఉన్న అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నానని చెప్పారు. ఉత్సవాలకు సంబంధించి ఆలయ పాలక మండలి, దేవాదాయ శాఖ అధికారులు చేసిన ఏర్పాట్లు, తీసుకున్న జాగ్రత్తల పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. అమ్మవారి కృపతో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. అలాగే ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్న సీఎం జగన్మోహనరెడ్డికి అవసరమైన శక్తియుక్తులను శ్రీకనకదుర్గమ్మ వారు ప్రసాదించాలని మంత్రి కొడాలి నాని వేడుకున్నారు.



## కోడూరులో వైభవంగా గురుపౌర్ణమి వేడుకలు

కోడూరు, జులై 24, ప్రజాపాలన ప్రతినిధి: కోడూరు లోని శ్రీ షిరిడి సాయి దివ్య ధ్యాన జ్ఞాన మందిరము నందు శనివారం గురుపౌర్ణమి పర్వదిన కార్యక్రమాలను సాయి బక్తులు అత్యంత వైభేపేతంగా నిర్వహించారు. తొలుత సాయినాధుని మూలవిరాట్ కి నవ విధ పంచామృత అభిషేకములు నిర్వహించారు. కోవిడ్ నిబంధనలకు అనుగుణంగా ఆలయ అర్చకులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం బాబా వారి పాదుకలు పల్లకిలో వుంచి సాయి కీర్తనలను ఆలపిస్తూ పురవీధుల్లో పల్లకి ఉత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రేపల్లే వెంకటనారాయణ(రఘు) అన్నం శివరామకృష్ణ, తోట శ్రీనివాసరావు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## ఆత్మగౌరవ ప్రతీక - సేవానిధి.. యడం బాలాజీ



పర్చూరు, ప్రజాపాలన ప్రతినిధి:యడం బాలాజీ ని చీరాల ప్రాంతంలో తెలియని వ్యక్తి వుండరు. తన తండ్రి రాజకీయ ఆశయ సాధనే ధ్యేయంగా చీరాల ప్రజా క్షేత్రంలోనికి ఫిరంగులా దూసుకు వచ్చిన యువ కెరటం ఇతను. %చీ=×% గా ముద్రపడి అందరిలో త్వరగా కలసిపోయి 12 సంవత్సరాలుగా చీరాల నియోజకవర్గ ప్రజలలో ఒకడుగా నిలిచి పోయిన వీరి జీవితం అందరికీ ఆదర్శం. యడం చిన రోశయ్య గా చీరాల ప్రజలకు గడప గడపకు పరిచయమైన తన తండ్రి అంటే యడం బాలాజీ గారికి ఎంతో ప్రేమ. తండ్రి నిరంతరం ప్రేమించే చీరాల ప్రజలపై యెనలేని అభిమానం చూపించే యడం బాలాజీ కి తన తండ్రి మార్గం శిరోధారమయ్యింది. ఆనాడు దశరథుని మాటకు కట్టుబడ్డ శ్రీరాముని ఆలోచనే తన ఆలోచనగా మెలిగాడు. ఉన్నత చదువు, సాధించిన సాఫ్టువేర్ కంపెనీ నాయకత్వ బాధ్యతలను ఒక ప్రక్క నిర్వహిస్తూనే మరోప్రక్క తాత, తండ్రుల రాజకీయ సేవా మార్గంలో పయనించాలని దృఢంగా నిర్ణయించుకొని చీరాల నియోజక వర్గంలో తాను నమ్ముకొన్న సిద్ధాంతాలను ప్రతి గడపకు తీసుకువెళ్ళాడు. మంచి హృదయం, తెలుగు - ఇంగ్లిష్ - హిందీ భాషల్లో అనర్గళంగా మాట్లాడే స్వభావం వీరికి కలిసివచ్చే అంశాలు. తన ఎదుట బాధపడే వ్యక్తిని చూసి తానూ చలించి పోతాడు. తన సహాయం కోరి వచ్చిన ప్రతి వ్యక్తికి ఏదో విధంగా సహాయం చేసి, అతని కళ్ళలో ఆనందం చూడనిదే నిద్రపట్టని అరుదైన వ్యక్తిత్వం గలిగిన సహృదయుడుగా చీరాల నియోజకవర్గ ప్రజలు చెప్పుకుంటుంటారు. అంతేకాదు తన ఇంటికి వచ్చిన నియోజకవర్గ ప్రజలకు కనీసం ఒక్క పూటైనా అన్నం పెట్టాలనేది తన కోరిక గా చెప్పే శ్రీ యడం బాలాజీ గారంటే రాజకీయాలకు అతీతంగా అందరూ అభిమానిస్తారు. రాజకీయం గా అనేక ఎత్తు పల్లాలను చవి చూసిన శ్రీ యడం బాలాజీ ఇచ్చిన మాటకు కట్టుబడే వ్యక్తి. ఎటువంటి గర్వం లేని మృదుస్వభావి. సౌమ్యుడు. 2014, 2019 అసెంబ్లీ ఎన్నికలలో ప్రత్యర్థుల రాజకీయ ఎత్తుగడలను సరైన సమయంలో పసిగట్టి చీరాల ఓటర్లను తనవైపు త్రిప్పుకోవడంలో చక్కని మార్గాలను అనుసరించాడు. అరాచకం, ఆక్రమణ, అబద్దాలు వంటివి తెలియని ఒక మంచి వ్యక్తిని మనం గెలిపించుకోలేకపోయామనే బాధ ఇప్పటికి చీరాల ప్రజలలో ఉన్నదంటే శ్రీ యడం బాలాజీ గారు తన వ్యక్తిత్వం ద్వారా చీరాల ప్రజల హృదయాలలో ఎటువంటి ముద్ర వేసుకున్నారో చెప్పవచ్చు. కరోనా వంటి విపత్కర పరిస్థితులలో కూడా కరోనా బాధితులకు అనేక విధాలుగా ఆదుకున్నారు. చీరాల నియోజక వర్గంలోని ప్రతి కార్యకర్త, ప్రతి నాయకుడు, ప్రతి రైతు, ప్రతి కార్మికుడు, ప్రతి ఓటరు అభిమానించే ప్రజా అభిమాని శ్రీ యడం బాలాజీ గారిని తప్పక గెలిపించుకోవాలి. చీరాల నియోజక వర్గం సర్వతోముఖాభివృద్ధి సాధించాలంటే యడం బాలాజీ గారితోనే సాధ్యం. ఎంతో విస్తారమైన సముద్ర తీరం ఉన్న చీరాల, ఎన్నో సహజ వనరులతో అభివృద్ధికి ఆమడదూరం లో ఉన్న చిన బొంబాయిని మనం ఆరాచక వాదుల నుండి రక్షించుకోవాలి. మన జీడిపప్పు, మన నేతన్నల అల్లికలు, మన సారస్వత సంపదను ప్రపంచానికి చాటి చెప్పే వ్యక్తి మన యడం బాలాజీ గారనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. చీరాల నియోజక వర్గం లోని అన్నదాతల బతుకులను బాగు చేసే సత్తా మన బాలాజీ గారికే వుంది. నియోజక వర్గంలో విద్య, వైద్యం, రోడ్లు, మురుగు నీటి కాల్వల ఆధునికీకరణ, డొంక రోడ్ల నిర్మాణం వంటి అనేక ఆధునిక సదుపాయాలూ చీరాలకు కలగాలంటే అంతర్జాతీయ సంబంధాలున్న యడం బాలాజీ గారు మన ఎం ఎల్ ఏ కావాలి. భారతీయ విలువలను కాపాడుకుంటూ - అంతర్జాతీయంగా చీరాలకు మంచి పేరు తేవడం కేవలం శ్రీ యడం బాలాజీ గారికే సాధ్యం.

## అత్యంత భక్తి శ్రద్దలతో శ్రీ గాయత్రి లలితా భాగవత యజ్ఞం



చీరాల(ఒంగోలు) : శ్రీరామ హంస సహ్యాద్రి ఆశ్రమం, జై గురుదేవ్ సహ్యాద్రి గాయత్రీ సాధకులు సుమ ఆధ్వర్యంలో, ఆషాడ మాస పూర్ణిమ అయిన వ్యాస పూర్ణిమ, గురుపూర్ణిమ సందర్భముగా శ్రీ గాయత్రి- లలితా భాగవత యజ్ఞంను, అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించారు .ఈ కార్యక్రమంలో అనేక మంది భక్తులు కుటుంబసమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. పూజల పాల్గొన్న భక్తులకు, ప్రత్యేకముగా ఆశ్రమం వారు సహ పంక్తి భోజన వసతి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వేటపాలెం మాజీ ఎంపీపీ బండ్ల తిరుమలా దేవి, ఆశ్రమ ప్రతినిధులు పాల్గొనడం జరిగింది.

## అక్రమ మద్యం రవాణా అడ్డుకున్న పోలీసులు



వత్సవాయి24జులై(ప్రజాపాలన) జగ్గయ్యపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ కి రాబడిన సమాచారం మేరకు ఇద్దరు వ్యక్తులు అక్రమ మద్యం సరఫరా చేస్తున్నారు అనే స మాచారంతో అదుపులోకి తీసుకున్న వత్సవాయి పోలీసులు ఎస్ఐ మహాలక్ష్ముడు మరియు సిబ్బంది, వివరాల్లోకి వెళితే పచ్చిపాల గోపి, పొలంపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి అదే విధంగా పచ్చిపాల పిచ్చయ్య, పొ లంపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి ఇరువురు కలిసి తె లంగాణ రాష్ట్రం నుంచి 135 మద్యం బాటిల్స్ అక్ర మంగా నందిగామ రవాణా చేస్తుండగా వత్సవాయి మండలం దబ్బాకుపల్లి గ్రామ శివారులో ఎస్ఐ, సి బ్బంది చాకచక్యంగా వారిని పట్టుకుని కేసు నమోదు చేయడం జరిగింది,ఈ కేసులో ఒక ద్విచక్ర వాహనం (స్పెండర్ ప్లస్) ఏపీ 07పీకే2550 సీజ్ చేయడం జరి గింది.


## శాకంబరీ మాత ఉత్సవాలలో ఎమ్మెల్యే మల్లాది విష్ణు



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి: సత్యనారాయణపురంలోని శ్రీ కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో శాకాంబరి మాత ఉత్సవాలు వైభవోపేతంగా జరిగాయి. మూలవిరాట్టు విగ్రహంతోపాటు ఆలయ ప్రాంగణాన్ని దేవస్థానం సిబ్బంది వివిధ రకాల కూరగాయలు, పండ్లతో నయన మనోహరంగా అలంకరించారు. ఈ పూజా కార్యక్రమాలలో గౌరవ శాసనసభ్యులు శ్రీ మల్లాది విష్ణు పాల్గొన్నారు. ఆలయ అర్చకులు ఆయనకు వేదాశీర్వచనంతో పాటుగా తీర్థ ప్రసాదాలు, స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. అనంతరం మల్లాది విష్ణు గారు మాట్లాడుతూ శాకంబరీ దేవి రూపంలోని అమ్మవారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అమ్మవారి ఆశీస్సులతో ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి సుపరిపాలన అందిస్తున్నారని పేర్కొన్నారు. అమ్మవారి ఆశీస్సులు ఈ ప్రభుత్వంపై ఎల్లవేళలా ఇదేవిధంగా ఉండాలని ప్రార్థించారు. సకాలంలో వర్షాలు కురిసి రాష్ట్రం పాడి పంటలతో విరాజిల్లాలని ప్రజలంతా ఆయురారోగ్యాలతో విలసిల్లాలని పూజలు నిర్వహించారు. కరోనా మహమ్మారి నుంచి ప్రజలకు త్వరలోనే విముక్తి కలిగి.. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ శర్వాణి మూర్తి, దోనేపూడి శ్రీనివాస్, ఎస్.శ్రీనివాస్, కె.వెంకటరమణ, మైలవరపు రాము, వెంకటేశ్వరరెడ్డి, చాంద్ శర్మ, జె.కె.సుబ్బారావు, మారుతి, సనత్ తదితరులు పాల్గొన్నారు.

గంగానమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు

ముత్యాలంపాడులోని గంగానమ్మ తల్లి ఆలయంలో శాకాంబరి దేవి ఉత్సవాలు కన్నులపండువగా జరిగాయి. అమ్మవారిని వివిధ రకాల పండ్లు, ఆకుకూరలు, కూరగాయలతో అందంగా అలంకరించారు. ఈ పూజ కార్యక్రమంలో గౌరవ శాసనసభ్యులు శ్రీ మల్లాది విష్ణు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఎన్ని సార్లు దర్శించుకున్న తనివి తీరని దివ్యమంగళ స్వరూపం అమ్మవారిదని పేర్కొన్నారు. అమ్మవారి దయతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని కాంక్షించారు. కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్లు శ్రీమతి పెనుమత్స శిరీష సత్యం, శర్వాణి మూర్తి, నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరాజు, మానం వెంకటేశ్వరరావు, సామంతపూడి రాఘవరాజు మరియు వైసీపీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన

సంపాదకీయం

ఆదివారం 25, జులై 2021

# నిరంకుశ సర్కారుకు సైబర్ ఆయుధం

తీవ్రవాద కార్యకలాపాలు, తీవ్రమైన నేరాలను నివారించాలనే ఏకైక లక్ష్యం, ప్రయోజనంతోనే ప్రభుత్వ నిఘా సంస్థలు, లా ఎన్‌ఫోర్స్‌మెంట్ సంస్థలకు తమ ఉత్పత్తులను, సేవలను అందిస్తున్నామని ఎన్.ఎస్.ఓ తన అధికార వెబ్‌సైట్‌లో పేర్కొంది. ఇజ్రాయిల్ రక్షణ మంత్రిత్వ శాఖకు చెందిన రక్షణ ఎగుమతుల నియంత్రణ సంస్థ పర్యవేక్షణ కింద ఈ లైసెన్సులు ఇవ్వబడతాయని తెలుస్తోంది. అంటే, భారత్‌లో ఏ ప్రైవేట్ సంస్థ కూడా వీటిని సమకూర్చుకోవడం అసాధ్యం. పైగా, హెచ్.డి. కుమారస్వామి సహాయకుడి ఫోన్ నెంబర్ పట్ల ఏ విదేశీ ప్రభుత్వానికి లేదా సంస్థకు ఆసక్తి వుంటుంది? లేదా జార?ండ్‌లో ఆదివాసీలను తమ భూముల నుండి వెళ్ళగొడుతున్న కార్యకలాపాలను వెలికి తీస్తున్న జర్నలిస్టు గురించి ఎవరికి కావాలి ? పెగాసస్ స్పైవేర్ కుంభకోణం కేవలం గోప్యతా హక్కును ఉల్లంఘించడం, అక్రమంగా నిఘా పెట్టడం, భద్రతా సంస్థల స్నూపింగ్‌కి సంబంధించినది మాత్రమే కాదు. అంతకంటే చాలా ఎక్కువే వుంది. పెగాసస్ మిలటరీ గ్రేడ్ స్పైవేర్ తో నిఘా విధించడం, హ్యాకింగ్ చేయడమనేది సరికొత్త స్థాయిలో వుంటుంది. దీనికి సంబంధించిన విస్తృతమైన దృశ్యం అస్పష్టంగా వుండకూడదు. గత ఏడేళ్ళుగా నిర్మించుకుంటూ వచ్చిన విస్తృతమైన నిరంకుశవాద నిర్మాణంలో భాగమే ఈ పెగాసస్ ప్రాజెక్టు. నిరంకుశ హిందుత్వ పాలనను స్థాపించి, సుస్థిరం చేసేందుకు ఎటువంటి మార్గాలనైనా అనుసరిస్తామనే సందేశం దీని ద్వారా ఇస్తోంది. యు.ఎ.పి.ఎ మాదిరిగా, బీమా కోరెగావ్ కేసు లోని నిందితుల కంప్యూటర్లను హ్యాక్ చేసి అందులో మాల్‌వేర్‌ను పెట్టేందుకు...బెదిరించడానికి, జైలు శిక్ష విధించడానికి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, ఇతర కేంద్ర సంస్థలను ఉపయోగించినట్లుగా...ప్రత్యర్థులపై పెగాసస్‌ను సైబర్ ఆయుధంగా ఉపయోగిస్తున్నారు.

ఇజ్రాయిల్ కంపెనీ ఎన్.ఎస్.ఓ తయారు చేసిన పెగాసస్ స్పైవేర్ వాడకం...భారత్‌లో ఏం వెల్లడిచేస్తోంది? ఎన్.ఎస్.ఓ డేటా బేస్ నుండి ఫ్రెంచి ఎన్‌జిఓ కు లీకైన ప్రపంచవ్యాప్తంగా వున్న 50 వేల ఫోన్ నెంబర్లలో దాదాపు వెయ్యి నెంబర్లు భారత్‌కి చెందినవే. పెగాసస్ స్పైవేర్‌కు నిఘా లక్ష్యాలుగా వీరు మారనున్నారు. వీరిలో 300 నెంబర్లను పరిశీలించి నిర్ధారించారు. ఈ జాబితాలో...ప్రతిపక్ష నేతలు రాహుల్ గాంధీ, టి.ఎం.సి నేత అభిషేక్ బెనర్జీ వున్నారు. కర్నాటకలో కాంగ్రెస్-జెడిఎస్ ప్రభుత్వ అప్పటి ముఖ్యమంత్రి, డిప్యూటీ ముఖ్యమంత్రి సహాయకుల నెంబర్లు వున్నాయి. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వంలోని ఇద్దరు మంత్రులు, వారిలో ఒకరు 2017లో కనీసం ఎం.పి కూడా కాదు. 40 మంది జర్నలిస్టులు, ఎన్నికల కమిషన్ సభ్యుడు ఒకరు, ఉమర్ ఖలీద్ వంటి విద్యార్థి కార్యకర్తలు, రైల్వే కార్మిక సంఘ నేత...ఇలా చాలా మంది వున్నారు.

ఈ స్పైవేర్‌ను ఉపయోగించడం వల్ల కలిగే ప్రయోజనాలు, వాటి ధోరణి స్పష్టమవుతోంది. అధికారంలో వున్న వారిని రక్షించేందుకు, ప్రతిపక్షాలను అస్థిరపరిచేందుకు, మీడియాలో పరిశోధనాత్మక గళాలను పర్యవేక్షించడానికి ఇది రూపొందించబడింది.

అప్పటి భారత ప్రధాన న్యాయమూర్తి లైంగిక వేధింపుల గురించి ఫిర్యాదు చేసిన మహిళ, ఆమె బంధువుల ఫోన్ నెంబర్లను ఈ స్పైవేర్ తోనే లక్ష్యంగా చేసుకున్నారు. కీలకమైన స్థానంలో వున్నవారిని రక్షించేందుకు ఇది ఉద్దేశించబడింది. ఇలా సేకరించిన సమాచారాన్ని న్యాయ వ్యవస్థ పరపతి కోసం ఉపయోగించవచ్చు.

మోడీ ప్రభుత్వ హయాంలో రాజ్యాంగ సంస్థలు దెబ్బ తింటున్నాయన్న మాటలు నిరంతరం వినిపిస్తున్నాయి. మోడీకి అనుకూలంగా ఎన్నికల కమిషన్ తీసుకున్న నిర్దిష్ట నిర్ణయాలపై అసమ్మతి వ్యక్తం చేసిన ఎన్నికల కమిషనర్ అశోక్ లావాసాను లక్ష్యంగా చేసుకోవడం చూస్తే, రాజ్యాంగ సంస్థల నిర్వాహకులను బెదిరించడానికి, నిరోధించడానికి అవసరం అనుకుంటే బ్లాక్‌మెయిల్ చేయడానికి ఈ స్పైవేర్‌ను ఎలా ఉపయోగిస్తున్నారో అర్థమవుతోంది.

ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయడానికి, మన ప్రజాస్వామ్యాన్ని మసకబార్చేందుకు చేసిన కుట్రగా మోడీ ప్రభుత్వం ఈ పెగాసస్ డేటాబేస్ వెల్లడిని కొట్టిపారేస్తోంది. పార్లమెంట్‌లో కేంద్ర సమాచార సాంకేతిక శాఖ మంత్రి వైష్ణవ్ మాట్లాడుతూ, ఆ జాబితా నిరాధారమైనదని ఎన్.ఎస్.ఓ చేసిన ప్రకటనను తమ వాదనకు సమర్థింపుగా ప్రస్తావించారు. అయితే పెగాసస్ స్పైవేర్‌ను కొనుగోలు చేసేందుకు ఏ ప్రభుత్వ సంస్థ అయినా ఎన్.ఎస్.ఓ ను సంప్రదించిందా లేదా అనేది వెల్లడించలేదు. దేశంలో అనధికారికంగా నిఘా విధించడం సాధ్యం కాదని మాత్రమే పునరుద్ఘాటించారు.

ఎన్.ఎస్.ఓ నుండి స్పైవేర్‌ను ఉపయోగించడం గురించి తమకేమీ తెలియదని ప్రభుత్వం బూకరిస్తోంది. వాస్తవానికి, 2019లో కూడా ఇలాగే తిరస్కరించింది. పెగాసస్‌ను ఉపయోగించి భారత్‌లో 121 మంది ఫోన్లు హ్యాక్ అయ్యాయని ఆనాడు వాట్సప్ పేర్కొంది. ఆ జాబితాలో బీమా కోరెగావ్ కేసు నిందితుల్లో కొంతమంది వున్నారు.

తీవ్రవాద కార్యకలాపాలు, తీవ్రమైన నేరాలను నివారించాలనే ఏకైక లక్ష్యం, ప్రయోజనంతోనే ప్రభుత్వ నిఘా సంస్థలు, లా ఎన్‌ఫోర్స్‌మెంట్ సంస్థలకు తమ ఉత్పత్తులను, సేవలను అందిస్తున్నామని ఎన్.ఎస్.ఓ తన అధికార వెబ్‌సైట్‌లో పేర్కొంది. ఇజ్రాయిల్ రక్షణ మంత్రిత్వ శాఖకు చెందిన రక్షణ ఎగుమతుల నియంత్రణ సంస్థ పర్యవేక్షణ కింద ఈ లైసెన్సులు ఇవ్వబడతాయని తెలుస్తోంది.

అంటే, భారత్‌లో ఏ ప్రైవేట్ సంస్థ కూడా వీటిని సమకూర్చుకోవడం అసాధ్యం. పైగా, హెచ్.డి. కుమారస్వామి సహాయకుడి ఫోన్ నెంబర్ పట్ల ఏ విదేశీ ప్రభుత్వానికి లేదా సంస్థకు ఆసక్తి వుంటుంది? లేదా జార?ండ్‌లో ఆదివాసీలను తమ భూముల నుండి వెళ్ళగొడుతున్న కార్యకలాపాలను వెలికి తీస్తున్న జర్నలిస్టు గురించి ఎవరికి కావాలి?

అందరి వేళ్ళు మోడీ ప్రభుత్వం, దాని భద్రతా సంస్థల వైపే చూపిస్తున్నాయి. ఇతర దేశాల్లో సాక్ష్యాధారాల విచారణ చూస్తే ఇది మనకు మరింత స్పష్టమవుతోంది. మెక్సికో లో మొత్తంగా 15 వేల మంది నెంబర్లు లక్ష్యంగా మారాయి. అందులో 50 మంది ప్రస్తుత అధ్యక్షుడు మాన్యుయెల్ లోపెజ్ ఒబ్రాడర్‌కు అత్యంత సన్నిహితులు. అధ్యక్షుని భార్య, పిల్లలు, సహాయకులు, డాక్టర్ అందరి నెంబర్లూ నిఘా నీడలోనే వున్నాయి. కానీ, 2017లో ఒబ్రాడర్ ప్రతిపక్ష నేతగా వున్నపుడు ఇదంతా జరిగింది.

మొదటిసారిగా 2011లో రక్షణ మంత్రిత్వ శాఖ, తర్వాత జాతీయ భద్రతా నిఘా సర్వీసు, ఇతర ప్రభుత్వ భద్రతా బలగాలు ఈ పెగాసస్ స్పైవేర్‌ను తీసుకున్నారని మెక్సికన్ ప్రభుత్వం ధృవీకరించింది. పెగాసస్ స్పైవేర్‌ను సమకూర్చుకున్నామని మెక్సికో అంగీకరించినట్లు తెలుస్తోంది. కానీ భారత ప్రభుత్వం అలా చేయడానికి తిరస్కరిస్తోంది.

అయితే జరిగిన పరిణామాల వరుస క్రమం చూస్తే విషయం తేటతెల్లమవుతోంది. 2017 జులైలో ప్రధాని నరేంద్ర మోడీ ఇజ్రాయిల్‌లో పర్యటించారని కొన్ని మీడియా సంస్థలు తెలిపాయి. ఇజ్రాయిల్‌లో పర్యటించిన తొలి భారత ప్రధాని మోడీనే. ఆ సమయంలోనే అంటే జులై లోనే భారత్‌లో స్పైవేర్‌ను ఉపయోగించారని తెలుస్తోంది. అయితే, మోడీ పర్యటనకు ముందుగా, ఆయన పర్యటనకు అవసరమైన సన్నాహాలు చేయడానికి జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ మార్చిలో ఇజ్రాయిల్ వెళ్ళారు. మీడియాలో వచ్చిన అధికార సమాచారం ప్రకారం, భద్రతా సహకారానికి తీసుకోవాల్సిన కొత్త చర్యలపై చర్చించారని తెలిసింది. తీవ్రవాదం, భద్రతా రంగాల్లో మరింత బలమైన సంబంధాలు కోసం ఈ పర్యటనా సమయంలో కసరత్తు చేశారని తెలిసింది. ఇజ్రాయిల్ ఆయుధాలకు భారత్ అతి పెద్ద వినియోగదారు. అంతర్గత భద్రతా ప్రయోజనాలకు అవసరమైన పరికరాలు, సాంకేతికతను అందించడంలో కూడా ఇజ్రాయిల్ కీలకం. భారత్‌లో నిఘా, భద్రతా సంస్థలు ఉపయోగిస్తున్న పెగాసస్ స్పైవేర్ కూడా చాలా ఖరీదైనది.

చట్టాలను ఉల్లంఘించినవారు, అన్ని చట్టపరమైన హద్దులను అతిక్రమించినవారి జవాబుదారీతనాన్ని నిర్ధారించడమనేది ప్రజాస్వామ్య వ్యవస్థ పరిరక్షణకు, ప్రజల హక్కులను కాపాడేందుకు అత్యవసరం. మోడీ ప్రభుత్వం దీనికి తిరస్కరిస్తూ, దోషులను కాపాడాలని చూస్తున్నందున, ఉన్నత స్థాయిలో దర్యాప్తు జరపడం అనివార్యం. సుప్రీంకోర్టు ఇటువంటి విచారణపై చొరవ తీసుకుని, పర్యవేక్షించాలి.

# యు.పి జనాభా నియంత్రణ బిల్లు అశాస్త్రీయం

ఉత్తరప్రదేశ్ లో ఎస్సీ, ఎస్టీలలో సంతానోత్పత్తి రేటు అధికంగా ఉంది కాబట్టి ఈ బిల్లు రిజర్వేషన్లపై కూడా ప్రభావం చూపుతుంది. ఇది చట్టం అయి అమలులోకి వచ్చిన తర్వాత, మూడవ బిడ్డకు జన్మనిచ్చిన వారికి ఇళ్ళు, విద్య, అనేక సామాజిక భద్రతా పథకాలు నిరాకరించబడతాయి. అంటే మూడవ బిడ్డకు అంగన్ వాడీ కేంద్రానికి, లేక మధ్యాహ్న భోజన పథకంలో ప్రవేశం వుండదు. కేవలం నలుగురు సభ్యులకు మాత్రమే సబ్సిడీ రేషన్ ఇవ్వాలనే ఒక ప్రత్యేక సబ్ క్లాజ్ వలన .... ఎటువంటి నియమ నిబంధనలు లేని ఆహార భద్రతా చట్టం ఉల్లంఘనకు గురవుతుంది. ప్రస్తుతం అమలులో వున్న ఏ ఇతర చట్టాన్నైనా తిరస్కరించే ఒక క్లాజ్ కూడా వుంది. పార్లమెంట్ ఆమోదించిన ఒక జాతీయ చట్టం ద్వారా లబ్ధి పొందే అవకాశమున్న పౌరులను ఒక రాష్ట్ర ప్రభుత్వం అనర్హులను చేయవచ్చా? ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రపంచ జనాభా దినోత్సవం నాడు (జులై 11) 'యు.పి జనాభా నియంత్రణ విధానం 2021-2022' విడుదల చేశారు. ఇద్దరు పిల్లలకు మాత్రమే జన్మనివ్వాలనే నియమం పాటించిన వారికి ప్రోత్సాహకాలు, పాటించని వారికి జరిమానాలు విధించే బలవంతపు చర్యల గురించి విన్నవారంతా ఆశ్చర్యపోయారు. జనాభా నియంత్రణకు ఒక సహేతుకమైన విధానాన్ని అనుసరించడానికి బదులు, తల్లీపిల్లల హక్కులను నిరాకరించే చట్టాన్ని అమలు చేయడానికి యోగి పూనుకున్నారు. భారత్ లాంటి దేశంలో జనాభా నియంత్రణ చర్యలు వద్దని ఎవరూ అనరు. కానీ నియంత్రణ బిల్లులో పొందుపరిచిన బలవంతపు చర్యలు మహిళల హక్కులను కాలరాసేలా వున్నాయి. యోగి ఆదిత్యనాథ్ ప్రపంచ వ్యాప్తంగా జనాభాకు సంబంధించి జరిగిన చర్చల గురించి కూడా మాట్లాడారు. 1994లో 'జనాభా మరియు అభివృద్ధి'పై కైరో లో జరిగిన అంతర్జాతీయ మహాసభ, "అభివృద్ధే ఉత్తమమైన సంతాన నియంత్రణా సాధనం" అనే నినాదాన్ని ఇచ్చింది. కాబట్టి యోగి ఈ మహాసభ గురించి మాట్లాడాలి. ఆ నినాదాన్ని భారతదేశంతో పాటు 179 దేశాలు అంగీకరించి, సంతకాలు కూడా చేశాయి. ప్రోత్సాహకాలు, జరిమానాలు జనాభా స్థిరీకరణలో చాలా పరిమితమైన పాత్రనే పోషిస్తాయి. వాటి స్థానంలో ప్రజల్లో అవగాహన కల్పించి, వారే స్వచ్ఛందంగా సంతాన స్థిరీకరణలో భాగస్వామ్యం అయ్యే విధానాన్ని వాజ్‌పేయి ప్రభుత్వం 'జాతీయ జనాభా విధానం 2000'లో తీసుకుంది. 2019 లో నైరోబి లో జరిగిన ప్రపంచ జనాభా మహాసభలో, ప్రజలు స్వచ్ఛందంగా, తమకున్న అవగాహన తోనే సంతాన నియంత్రణకు హామీ ఇచ్చే విధానాన్ని భారతదేశం మరొకసారి నొక్కి వక్కాణించింది. సుప్రీంకోర్టులో నడుస్తున్న ఒక పిటిషన్ విషయమై "ప్రభుత్వ ఉద్యోగాలను, సబ్సిడీలను నిరాకరించడం ద్వారా 'ఇద్దరు పిల్లలకే పరిమితం కావాలనే ఆదేశాలను' అమలు చేయబోమని" కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఇటీవల తన అఫిడవిట్‌లో పేర్కొంది. 'ఉత్తరప్రదేశ్ జనాభా నియంత్రణ బిల్లు-2021'ని పౌరుల హక్కులపై చేసే ఒక పాశవిక దాడి అని, ఇది 'మైనారిటీ వ్యతిరేక' బిల్లు అని, రేపు యు.పి లో జరగబోయే ఎన్నికల్లో ప్రజలను విభజించేందుకు చేసే కుట్రలో భాగమే ఈ బిల్లని కొందరు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ బిల్లును ఒకసారి పరిశీలిస్తే...పేదలు, మహిళలు, పిల్లలకు హక్కులను ఇది నిరాకరిస్తుంది. దురదృష్టవశాత్తు, అనేక రాజకీయ పార్టీలు తమ పాలనా కాలంలో శిక్షల ద్వారానే జనాభా నియంత్రణా చర్యలను అమలు చేశాయి.


భారీ అసమానతలు పెరిగిన నయా ఉదారవాద సంస్కరణల కాలంలో రాజ్యాంగబద్ధంగా, చట్టబద్ధంగా కల్పించిన హక్కులను ఈ బిల్లు నిరాకరిస్తుంది. చాలా కాలంగా...సామాజిక, ఆర్థిక సూచికలైన పేదరికం, ఆరోగ్యం, అక్షరాస్యత, శిశు మరణాలతో ముడిపడి సంతానోత్పత్తి రేటు వుంటోంది. 'జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే' ప్రకారం, సంతానోత్పత్తి రేటు షెడ్యూల్డ్ తెగలు, దళితులు, ముస్లింలు, ఓబీసీ ల లాంటి సామాజిక వర్గాల్లోనే అధికంగా వుంది. ఆ వర్గాలకు చెందిన తక్కువ ఆదాయం కలిగిన మహిళల్లో సంతానోత్పత్తి రేటు అధికంగా వుంది. సామాజికంగా అణచివేతకు గురవుతున్న ఈ పేదలనే, ఈ జనాభా నియంత్రణ బిల్లు శిక్షిస్తుంది.

ఈ బిల్లు లోని 8వ క్లాజ్ మరియు దానిలో ఉన్న అనేక సబ్ క్లాజ్ లు, ఇద్దరు పిల్లలకు మాత్రమే జన్మనివ్వాలనే నియమాన్ని పాటించని వారికి ఒకరకంగా చెప్పాలంటే శిక్ష వేస్తున్నాయి. వారు అన్ని రకాల ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందే అవకాశం లేకుండా, ప్రభుత్వ ఉద్యోగాలు, ఉద్యోగాల్లో పదోన్నతులను కూడా నిరాకరించడం ద్వారా కార్మిక హక్కులను ఉల్లంఘిస్తున్నాయి. ఉత్తరప్రదేశ్ లో ఎస్సీ, ఎస్టీలలో సంతానోత్పత్తి రేటు అధికంగా ఉంటుంది కాబట్టి ఈ బిల్లు రిజర్వేషన్లపై కూడా ప్రభావం చూపుతుంది. ఇది చట్టం అయి అమలులోకి వచ్చిన తర్వాత...మూడవ బిడ్డకు జన్మనిచ్చిన వారికి ఇళ్ళు, విద్య, అనేక సామాజిక భద్రతా పథకాలు నిరాకరించబడతాయి. అంటే మూడవ బిడ్డకు అంగన్ వాడీ కేంద్రానికి, లేక మధ్యాహ్న భోజన పథకంలో ప్రవేశం వుండదు. కేవలం నలుగురు సభ్యులకు మాత్రమే సబ్సిడీ రేషన్ ఇవ్వాలనే ఒక ప్రత్యేక సబ్ క్లాజ్ వలన...ఎటువంటి నియమ నిబంధనలు లేని ఆహార భద్రతా చట్టం ఉల్లంఘనకు గురవుతుంది. ప్రస్తుతం అమలులో వున్న ఏ ఇతర చట్టాన్నైనా తిరస్కరించే ఒక క్లాజ్ కూడా వుంది. పార్లమెంట్ ఆమోదించిన ఒక జాతీయ చట్టం ద్వారా లబ్ధి పొందే అవకాశమున్న పౌరులను ఒక రాష్ట్ర ప్రభుత్వం అనర్హులను చేయవచ్చా? ఈ మధ్యే ఢిల్లీలో, ఢిల్లీ ప్రభుత్వం, రేషన్ ను ఇంటింటికి వెళ్ళి ఇచ్చే ఒక పథకాన్ని ప్రతిపాదించినపుడు, ఇది ఆహార భద్రతా చట్టానికి వ్యతిరేకం అని కేంద్ర ప్రభుత్వం వ్యతిరేకించింది. మరి ఇప్పుడు ఆహార భద్రతా చట్టానికి వ్యతిరేకంగా పిల్లల రేషన్‌లో కోత విధించే ఈ 'జనాభా నియంత్రణ బిల్లు ప్రతిపాదన' విషయంలో కేంద్రం ఎందుకు మౌనం వహిస్తోంది? ఇలాంటి విధానాలు ఆకలి, పౌష్టికాహార లోపం, శిశు మరణాల రేటును తీవ్రంగా పెంచడానికి దారితీస్తాయి. పుట్టిన బిడ్డను ఒక రాష్ట్ర ప్రభుత్వం ఇలా ఎలా శిక్షిస్తుంది?

చారిత్రకంగా అన్ని జనాభా నియంత్రణ విధానాలు, మహిళల శారీరక నియంత్రణ, వారి పునరుత్పత్తి హక్కుల నిరాకరణ పైనే కేంద్రీకరించాయనే విషయం మనకు తెలిసిందే. మగ పిల్లల ప్రాధాన్యతా సంస్కృతికి తోడు లింగ నిర్ధారణ పరీక్షలు, ఆడపిల్లలు పుట్టకుండా గర్భస్రావాలు చేయించడం ద్వారా భారతదేశంలో పితృస్వామిక విశ్వాసాలు బలపడతాయి. ఉత్తరప్రదేశ్ లో లింగ నిష్పత్తి ప్రతి 1000 మంది పురుషులకు, కేవలం 903 మంది స్త్రీలు ఉండగా, కేరళలో 1047, తమిళనాడులో 954 మంది స్త్రీలు వున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఇద్దరు పిల్లలకు మాత్రమే జన్మనివ్వాలనే నియమాన్ని విధించడమంటే, గర్భిణీ స్త్రీలు లింగ నిర్ధారణ పరీక్షలు చేయించుకొని, పుట్టబోయేది అమ్మాయని తేలితే, అబ్బాయి కోసం గర్భ స్రావం చేయించుకునే పరిస్థితి దాపురిస్తుంది. నియంత్రించవలసింది మహిళల సంతానోత్పత్తిని కాబట్టి, 'జనాభా నియంత్రణా చర్యలు' మహిళలపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తాయి.

గతంలో, స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు అర్హతగా 'ఇద్దరు పిల్లల' నియమాన్ని విధిస్తూ చట్టాలను అమలు చేసినప్పుడు ప్రతికూల ఫలితాలను చవిచూడాల్సి వచ్చింది. ఆ సమయంలో ముగ్గురు పిల్లలు వున్నారనే కారణంతో అనేక మందిని ఎన్నికల్లో అనర్హులుగా పోటీ నుంచి తప్పించాయి. 21 జిల్లాలకు గాను, ఐదు జిల్లాల్లో 'ఇద్దరు పిల్లల' నిబంధనను అమలు చేయడంతో పాటు, 54 శాతం మందిని కేవలం ప్రాథమిక విద్య, లేదా నిరక్షరాస్యత కారణం చూపి అనర్హులుగా ప్రకటించారు. అనర్హులలో 78 శాతం మంది, జనాభాలో సామాజికంగా బలహీన వర్గాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలు వున్నారు. వారిలో సగం మందికి పైగా రూ.20 వేల కన్నా తక్కువ సంవత్సరాదాయాన్ని కలిగి ఉన్నారు. మహిళలపై ప్రభావం చూపుతుందన్న కారణంగా, మహిళా సంఘాలు ఇటువంటి చట్టాలను సవాల్ చేస్తూ సుప్రీం కోర్టుకు వెళ్తే, కోర్టు కూడా ఆ చట్టాలను సమర్థించడం విడ్డూరం.

ప్రభుత్వోద్యోగులకు పదోన్నతులు, వడ్డీ లేని రుణాల లాంటి ప్రోత్సాహకాలను (ఉద్యోగి లేదా అతని భార్య/ఆమె భర్త) ఇద్దరు పిల్లలు పుట్టిన తర్వాత గర్భ నిరోధక ఆపరేషన్ చేయించుకునే నిబంధనతో మాత్రమే అందజేస్తారు. ఒక బిడ్డ పుట్టిన తర్వాత అయితే ప్రోత్సాహకాలను పెంచుతారు. అంటే దీనివల్ల



మహిళలు మాత్రమే గర్భ నిరోధక ఆపరేషన్ చేయించుకునే విధంగా వారిపై ఒత్తిడి పెరుగుతుంది. నేషనల్ హెల్త్ మిషన్ 2017-18 నివేదిక ప్రకారం భారతదేశంలో 93.1 శాతం మహిళలు గర్భ నిరోధక ఆపరేషన్ చేయించుకున్నారంటే మహిళలపై ఎంత ఒత్తిడి ఉందో అర్థం చేసుకోవచ్చు. నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే-5 నివేదిక దాదాపు అన్ని రాష్ట్రాల్లో సంతానోత్పత్తి రేటు గణనీయంగా తగ్గినట్టు తెలియజేస్తుంది. 2006 నుండి 2016 మధ్య కాలంలో హిందూ కుటుంబాల్లో సంతానోత్పత్తి రేటు 2.6 నుండి 2.1 కు, ముస్లిం కుటుంబాల్లో 3.4 నుండి 2.6 కు తగ్గిందని ఒక నివేదిక తెలిపింది. అస్సాం లో ముస్లిం మహిళల సంతానోత్పత్తి రేటు 3.7 నుండి 2.4 కు పడిపోగా, ఇప్పుడు ఆ రాష్ట్రంలో ముస్లిం జనాభా పెరుగుతుందని, దానిని నియంత్రించడానికి ప్రజలకు అవగాహన కల్పించడం కోసం జనాభా నియంత్రణ సైన్యాన్ని వినియోగిస్తున్నట్లు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి హేమంత్ బిస్వా శర్మ చెప్తున్నారు. దేశంలో జనాభా పెరుగుదలకు మూల కారణం ముస్లింలనీ, సంఘ్ పరివార్ శక్తులు ముస్లింలకు వ్యతిరేకంగా తమ రాజకీయ ప్రచారాన్ని ప్రారంభించాయి. దేశ ప్రగతికి ముస్లింలు అవరోధంగా వున్నారనీ, వారు అవకాశమున్న ప్రతీ చోటా విషం కక్కుతున్నారు.

భారతదేశాన్ని మింగుతున్న సంక్షోభానికి మూల కారణం జనాభాలో కాకుండా, పేదరికంలో దాగి వుంది. ప్రజా శ్రేయస్సు, ప్రజల సంక్షేమం లాంటివేవీ ప్రభుత్వ ఎజెండాలో లేవు. అక్షరాస్యతా స్థాయి, సామాజిక స్పృహ, జనాభా పెరుగుదలలు అన్నీ ఒకదానితో ఒకటి ముడిపడి వుంటాయి. ప్రజలు విద్యావంతులై, సాధికారతతో వారి అవగాహన మెరుగుపడితే ఎటువంటి బలవంతపు చర్యలు లేకుండానే సంతానోత్పత్తి నియంత్రణను సాధించవచ్చు.

కేరళ లాంటి రాష్ట్రాలు విద్యా వైద్య, ఆరోగ్య రంగాల్లో చేసిన అభివృద్ధి ఫలితాలను ఈ విషయంలో పరిగణనలోకి తీసుకోవాలి. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం, ప్రజల జీవన పరిస్థితులను ఏనాడూ పట్టించుకో లేదు. కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వున్న ప్రభుత్వ విధానాల వల్ల హిందూముస్లింలు ఇరువురూ బాధితులుగా మారుతున్నారనడంలో సందేహం లేదు.

## మహిళలకు దిశ యాప్ గురించి అవగాహన




చిల్లకల్లు24జులై(ప్రజాపాలన)కృష్ణా జిల్లా ఎస్పి శ్రీ సిద్ధార్థ కౌశల్ ఆదేశాల మేరకు, నందిగామ డి.ఎస్.పి.నాగేశ్వర్ రెడ్డి పర్యవేక్షణలో, జగ్గయ్యపేట స ర్కిల్ ఇన్స్పెక్టర్ పి .చంద్రశేఖర్ ఆద్వర్యంలో, చిల్లక ల్లు ఎస్ఐ .దుర్గాప్రసాద్ దిశ యాప్ గురించి చిల్లకల్లు గ్రామ సచివాలయం నందు మహిళా పోలీస్ మరి యు సచివాలయ సిబ్బంది మహిళ మిత్రలకు మరి యు మహిళలకు దిశ యాప్ గురించి అవగాహన కార్యక్రమం దాని సూచనలు తెలియజేసినారు .గ్రా మంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జ రిగినా ప్రతి విషయాన్ని తమ దృష్టికి తీసుకురావాలని అని ఎస్ఐ దుర్గా ప్రసాద్ తెలియజేశారు. తమకు సమాచారం ఇచ్చిన వారిని గోప్యంగా ఉంచుతామని సమావేశంలో తెలియజేసినారు.

## తప్పిపోయిన వృద్ధుడిని కుమారులకు అప్పగించిన ఎస్సై హరిప్రసాద్




పెనుగంచిప్రోలు24జులై(ప్రజా పాలన) పెనుగం చిప్రో లు గ్రామములో శ్రీ లక్ష్మి తిరుపతమ్మ అమ్మవారి దేవ స్థానం సమీపములో ఒక వృద్ధుడు సొమ్మసిల్లి పడి పోయి ఉన్నాడన్న సమాచారము అందుకున్న ఎస్ఐ .హరి ప్రసాద్ వెంటనే అక్కడికి చేరుకొని అతనికి స పర్యలు చేసిన అనంతరం తనని వివరాలు అడుగగా తన పేరు నల్లమేకల నరసింహారావు, వయస్సు78 సం:రాలు తుళ్ళూరు గ్రామము, కోసూరు మండలం, గుంటూరు జిల్లా అని తాను మతి స్థితి సరిగా లేక వారి గ్రామము నుండి విజయవాడ హాస్పిటల్ కి వచ్చి అంతరం పొరపాటున విజయవాడలో పెనుగం చిప్రోలు బస్సు ఎక్కి పెనుగంచిప్రోలు గుడి వద్ద దిగి నట్లు ఎక్కడికి వెళ్ళాలో తెలియక బాగా నీరసించి ఉ న్నాను అని చెప్పగా అంతట ఎస్ఐ తనకి రాత్రి బస చేయడానికి అవకాశం కల్పించి తనకి రక్షణ గా వారి పొలిసు సిబ్బంది ఒకరిని నియమించి వారి ఇద్దరు కుమారులు అయిన నల్లమేకల నాగరాజు మరియు జానకయ్యలని పెనుగంచిప్రోలు పిలిపించి వాళ్ళకి సురక్షితము గా అప్పగించడం జరిగినది.

## ప్రాంగణ ఇంటర్వ్యూల్లో అమ్రిత సాయి విద్యార్థులు ఎంపిక



కంచికచర్ల జూలై 24 ప్రజాపాలన:కంచికచర్ల అమ్రిత సాయి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు అన్ లైన్ పెస్మెంట్ డైవ్ లో విజయం సాధించడం పట్ల క ళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ శ్రీ కె. రామ్మో హన్ రావు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వా రు మాట్లాడుతూ ప్రముఖ సాఫ్ట్ వెర్ దిగ్గజం వర్ఛ్యు సా కన్సల్టెటింగ్ ప్రయివేటు లిమిటెడ్ మరియు క్యాప్ జెమిని హైదరాబాద్ కు చెందిన కంపెనీల ప్రతినిధులు విద్యార్థులకు హెచ్ ఆర్ మరియు టెక్నికల్ రౌండ్స్ ని ర్వహించి, అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థు లను ఎంపిక చేసి నియమాక ఉత్తర్వులు అందజేయ డం జరిగింది. వర్ఛ్యుసా కన్సల్టెటింగ్ ప్రయివేటు లి మిటెడ్ కంపెనీ వారు ఎ. గౌతమ్ ను అసొసియేట్ ఇం జనీరుగా ఎంపిక చేసి 4 లక్షల రూపాయలు వార్షిక వే తనంగా నిర్ణయించారు. క్యాప్ జెమిని కంపెనీ తరు పున జి. లావణ్య ను సాఫ్ట్ వేర్ ఇంజినీర్ గా ఎంపిక చేసి 3.5 లక్షల రూపాయలు వార్షిక వేతనంగా నిర్ణ యించారు.ఎంపికైన విద్యార్థులు ఎ. గౌతమ్ మరి యు జి. లావణ్య లను కాళాశాల సెక్రటరీ అండ్ కర స్పాండెంట్ శ్రీ రామ్మోహనరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం .శశిధర్,టి పి ఒ డాక్టర్ పి చిరంజీవి, అధ్యాపకులు వి ద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బి.సి. కులాల వారి జనగణన చేపట్టాలి: జిల్లా మహిళా అధ్యక్షురాలు మోర్ల లక్ష్మీ డిమాండ్




విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి: ఈరోజు ఆంధ్రప్రదేశ్ బాక్వార్డ్ క్లాస్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షురాలు మోర్ల లక్ష్మీ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 74 సంవత్సరాలు అవుతున్నా ఇప్పటివరకూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బి.సి.ల కులాల వారి జనగణన చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోన్నాయని కేవలం ఓటు బ్యాంక్ గా మాత్రమే చూస్తున్నారన్నారు. గత పాదయాత్ర లో జగన్మోహన్ రెడ్డి కులాల వారి జనగణన చేపడతామని చెప్పి ఇప్పటివరకూ దాని ఊసే ఎత్తడంలేదని, నిజంగా చిత్తశుద్ధి ఉంటే వాలంటీర్ వ్యవస్తానుపయోగించుకొని కేవలం రెండు రోజుల్లో కులాలవారి జనగణన చేపట్టవచ్చుని గుర్తు చేశారు. కేంద్రంలో మోడీ బి.సి.వణిగా చెప్పుకొచ్చి ఇప్పుడు 2021 జనగణన సమయంలో జనాభా లెక్కల్లో కేవలం ఎస్టీ ఎస్సీ లకి తప్పా ఇతర కులాల జనాభాని లెక్కించడం కుదరదని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ గారు లోక్ సభలో ప్రకటించడం బి.సి.ల ఆశలపై నీళ్లు చల్లడమేనని వాపోయారు. ఎప్పుడైతే కులాల వారి జనగణన జరుగితోందో అప్పుడే రాజ్యాధికారంలో ,అభివృద్ధి లో దామాషా ప్రకారం వారి వాటా దక్కుతుందని తెలిపారు. ఇప్పటికైన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం జనగణన చేయించి వారి అభివృద్ధికి తోడ్పడాలని డిమాండ్ చేశారు. లేకపోతే త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేయడానికి సన్నాహాలు చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో సిటీ మహిళా అధ్యక్షురాలు డి. సాంబ్రాజ్యం, దుర్గ, తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రంలో పలువురు జూనియర్ సివిల్ జడ్జిల బదిలీలు

**కృష్ణాజిల్లాలో 15 మంది బదిలీ.. రాష్ట్ర హై కోర్టు ఉత్తర్వులు.**



మచిలీపట్నంజులై 24, ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ లో వివిధ జిల్లాలలో 62 న్యాయస్థానాలలో న్యాయమూర్తులుని బదిలీ చేస్తూ రాష్ట్ర హైకోర్టు శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది. శనివారం ఈ మేరకు జిల్లాలోని ముఖ్య కేంద్రాలకు బదిలీ ఉత్తర్వులు అందినట్లు మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ తెలియజేశారు. కృష్ణాజిల్లాలో కేసుల సత్వర పరిష్కారం కోసం 15 న్యాయస్థానాల్లో నూతన న్యాయమూర్తులను నియమించడం, కొత్త వారిని బదిలీ చేయటం పట్ల లంకిశెట్టి బాలాజీ హర్షం వ్యక్తం చేశారు. కృష్ణాజిల్లాలో మచిలీపట్నం రెండవ అదనపు కోర్టు న్యాయమూర్తి కే.గురు అరవింద్ ను కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు బదిలీ చేశారు. మచిలీపట్నం మొబైల్ మెజిస్ట్రేట్ ఎస్. శ్రీనివాస కళ్యాన్ ని కడప జిల్లా సిద్దవటం కు బదిలీ చేశారు. ఏడాదిగా కాళీగా ఉన్న మచిలీపట్నం మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జిగా శ్రీకాకుళం జిల్లా పాలకొండ జూనియర్ సివిల్ జడ్జి షేక్ జియావుద్దీన్ ని బదిలీ అయ్యారు. ఖాళీగా ఉన్న బంటుమిల్లి జూనియర్ సివిల్ జడ్జిగా చిత్తూరు మొబైల్ మెజిస్ట్రేట్ ఈ. సుధాకర్ రావు ను బదిలీ అయ్యారు. ఖాళీగా ఉన్న విజయవాడ రెంట్ కంట్రోలర్ కోర్టు కి అనంతపురం ఉరవకొండ జూనియర్ సివిల్ జడ్జి శుద్ధపల్లి కోమలవల్లి ని బదిలీ అయ్యారు. నూజివీడు మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జిగా అనంతపురం జిల్లా గుంతకల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.తంగామణిని బదిలీ అయ్యారు. విజయవాడ మూడో అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి.విజయలక్ష్మి ని విశాఖపట్నం జిల్లా భీమునిపట్నం మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి బదిలీ అయ్యారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్నా ఉయ్యూరు జూనియర్ సివిల్ జడ్జిగా కడప జిల్లా మైదుకూరు జూనియర్ సివిల్ జడ్జి బి. బేబీ రాణి బదిలీ అయ్యారు. శ్రీకాకుళం జిల్లా మొబైల్ మెజిస్ట్రేట్ జి. లెనిన్ బాబుని తిరువూరు జూనియర్ సివిల్ జడ్జిగా బదిలీ అయ్యారు. ఖాళీగా ఉన్న తిరువూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగా ప్రస్తుతం తిరువూరులో అదనపు జూనియర్ సివిల్ జడ్జి గా వున్నా ఎం శివ కిరణ్ ను బదిలీ అయ్యారు. విజయవాడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గా తుని లో పనిచేస్తున్న మారపు శ్రీధర్ ను బదిలీ అయ్యారు. విజయవాడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గా పనిచేస్తున్న కె కృష్ణ సత్యలతని విజయవాడలో 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గా బదిలీ అయ్యారు. గుడివాడ అదనపు జూనియర్ సివిల్ జడ్జిగా కాకినాడ రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కే.నాగగలక్ష్మి ని బదిలీ అయ్యారు. గుడివాడలో జూనియర్ సివిల్ జడ్జి గా పనిచేస్తున్న సిహెచ్ కిషోర్ కుమార్ ను గుడివాడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బదిలీ అయ్యారు. గుడివాడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శివ శంకర్ రెడ్డిని విశాఖపట్నం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగా బదిలీ అయ్యారు.

## ఎస్.పి నిర్ణయాలపట్ల హర్షం వ్యక్తంచేసిన లంకిశెట్టి బాలాజీ



మచిలీపట్నం (ప్రజాపాలన): "ప్రతిరోజు స్పందన" కార్యక్రమం తో పోలీస్ వ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని మరింత పెంచిందని మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు లంకిశెట్టి బాలాజీ అన్నారు. ఎస్పీగా పదవి బాధ్యతలు స్వీకరించిన వెంటనే జిల్లాలో స్వయంగా క్షేత్రస్థాయిలో విస్తృత పర్యటన చేసిన నూతన ఎస్పి సిద్దార్థ కౌశల్ కు లంకిశెట్టి కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లా ఎస్పీగా జిల్లా ముఖ్య కేంద్రంలో ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా సుదీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న రోడ్లపై పశువుల సంచారాన్ని నియంత్రణ కోసం తీసుకున్న చర్యలు హర్షణీయమని, హెల్మెట్ ధారణ, దిశ యాప్ ని కోసం ఎక్కువమంది మహిళలకు అందుబాటులోకి తీసుకురావటం వంటి మంచి కార్యక్రమాలను చేపట్టడం అభినందనీయమని బాలాజీ అన్నారు. స్థానిక కొనేరుసెంటర్, మెయిన్ రోడ్ వెంబడి ఆక్రమణలు తొలగించి పట్టణ అందాన్ని మరింత పెంచే విధంగా గా సిగ్నల్ లైట్స్ ఏర్పాట్లు పరిశీలించాలని కోరారు. పట్టణంలో మైనర్ ల వాహనాలు రైడింగ్ ను, చట్ట వ్యతిరేక చర్యలను అణచివేసే విధంగా, ప్రతి స్టేషన్ హౌస్ ఆఫీసర్ స్టేషన్ కే పరిమితం కాకుండా తమ పోలీస్ స్టేషన్ పరిధిలో ద్విచక్రవాహనంపై సంచారం చేసే విధంగా తగు సూచనలు కూడా ఇవ్వాలని బాలాజీ కోరారు. "ప్రతిరోజు స్పందన" కార్యక్రమాన్ని ఆసరాగా తీసుకుని, కొంతమంది అబద్ధపు సంగతులు తో అమాయకులపై ఫిర్యాదు చేసే అవకాశం ఉందని, అటువంటి వారిపై తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని బాలాజీ అన్నారు. ఎస్పీ కార్యాలయం నుండి స్పందన ఫిర్యాదు వచ్చిందని, పోలీస్ స్టేషన్లో అమాయకులపై హడావిడిగా ఒత్తిడి తీసుకువచ్చే విధంగా ఉ ఒండకూడదు అని కూడా బాలాజీ అన్నారు. ఈ విషయంలో మైనర్లు మహిళలు వృద్ధుల పట్ల మరింత అప్రమత్తంగా ఉండవలసిన అవసరం ఉందన్నారు.

## తమ ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వం:పేర్ని నాని



ఏలూరు, జులై 24, ప్రజాపాలన ప్రతినిధి: రైతు సంక్షేమమే ధ్యేయంగా పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న తమ ప్రభుత్వం రైతు పక్షపాతి అని జిల్లా ఇన్చార్జి, సమాచార పౌర సంబంధాలు, రవాణా శాఖ మాత్యులు శ్రీ పేర్ని వెంకట్రామయ్య (నాని) అన్నారు.జిల్లా సహకార కేంద్ర బ్యాంక్,ఏలూరు నూతన చైర్ పర్సన్ గా పి వి ఎల్ నరసింహరాజు,పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం శనివారం జిల్లా సహకార కేంద్ర బ్యాంకులో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ఇంఛార్జి మంత్రి, సమాచార పౌర సంబంధాలు, రవాణా శాఖ మాత్యులు శ్రీ పేర్ని వెంకట్రామయ్య (నాని) మాట్లాడుతూ ఎంతో ఘన చరిత్ర కలిగిన జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్ పర్సన్ గా నియమితులైన నరసింహరాజు ఇతర పాలకవర్గ సభ్యులకు మంత్రి అభినందనలు తెలిపారు. రైతుల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిందన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు వర్తింపు చేస్తున్నామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 31 లక్షల మంది నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇచ్చామన్నారు. కుల,మత, ప్రాంతాలు, రాజకీయాలకతీతంగా పేదరికమే కొలమానంగా సంక్షేమ ఫలాలను అందిస్తున్నామన్నారు. సాలీనా అరవై వేల కోట్ల రూపాయలు లబ్ధిదారుల ఖాతాలకు జమ చేసామన్నారు. కష్టపడి పనిచేసే ప్రతీ ఒక్కరిని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గుర్తించుకొని వారికి పదవులను కేటాయిస్తున్నారన్నారు. గ్రామ పంచాయతీలు, జెడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించామన్నారు. కరోనా కష్టకాలంలో సైతం ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నా మన్నారు. నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన చైర్ పర్సన్ ,నూతన పాలకవర్గ సభ్యులు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ను అభివృద్ధి పథంలో నడిపిస్తూ రైతులకు తమ పూర్తి సహకారాన్ని అందించాలని మంత్రి పేర్ని నాని కోరారు.రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు శ్రీ ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్ (ఆళ్ల నాని) మాట్లాడుతూ రాష్ట్రంలోనే ప్రత్యేకత సంతరించుకున్న జిల్లా సహకార కేంద్ర బ్యాంకుకు ఎంతో మంది ప్రముఖులు చైర్మన్లుగా తమ సేవలు అందించారని గుర్తు చేశారు. కేంద్ర, రాష్ట్ర స్థాయిలో ఎన్నో అవార్డులను సాధించిన ఘనత ఈ బ్యాంకుకు ఉందన్నారు. రాష్ట్రానికి అన్నపూర్ణగా గుర్తింపు పొందుతున్న పశ్చిమ గోదావరి జిల్లాల్లో రైతాంగం ఎక్కువని, వ్యవసాయ ఆధారిత జిల్లాకు కీలకమైన జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్, పాలకవర్గ సభ్యులు రైతులకు సేవలందించి గుర్తింపు తీసుకు రావాలన్నారు. ఎంతో అనుభవం ఉన్న వ్యక్తి, యండగండి బ్యాంక్ సొసైటీ అభివృద్ధికి కృషిచేసిన వ్యక్తి పి వి ఎల్ నరసింహరాజు అని అన్నారు. గత ప్రభుత్వాలు వ్యవసాయరంగాన్ని నిర్లక్ష్యం చేశాయని అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతుల సంక్షేమానికి అనేక పథకాలను ప్రవేశపెట్టనున్నారు. రైతు భరోసా ద్వారా ప్రతి సంవత్సరం పేదరైతులకు పెట్టుబడి నిధి, రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు సబ్సిడీపై అందిస్తూ వారు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించి అన్ని విధాలా ఆదుకుంటున్నామని మంత్రి అన్నారు. నూతన పాలకవర్గ సభ్యులు, చైర్ పర్సన్ జిల్లా రైతాంగానికి సేవలు అందించాలని కోరారు.జిల్లా సహకార కేంద్ర బ్యాంకు అభివృద్ధికి తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని మంత్రి ఆళ్ల నాని అన్నారు,రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మాత్యులు చెరుకువాడ శ్రీరంగనాథరాజు మాట్లాడుతూ కౌలు రైతులను ఆదుకోవాలని,వారికి పూర్తిస్థాయిలో రుణాలు అందించాలని కోరారు. గత ప్రభుత్వ కాలంలో సహకార బ్యాంకును పాలకవర్గం నిర్లక్ష్యం చేశారని అన్నారు. ప్రతి గ్రామంలోనూ రైతుల అవసరాలను స్థానికంగానే తీర్చేలా రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి నూతన ఒరవడికి శ్రీకారం చుట్టామన్నారు. చైర్ పర్సన్ ఆధ్వర్యంలో నూతన పాలకవర్గ సభ్యులు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ను అభివృద్ధి పథంలో నడపాలని మంత్రి రంగనాథ రాజు కోరారు.మహిళాభివృద్ధి,శ్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు శ్రీమతి తానేటి వనిత మాట్లాడుతూ రైతులకు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు అండగా ఉండాలన్నారు. గత ప్రభుత్వాలు వ్యవసాయం దండగ అని విమర్శించి రైతులను నిర్లక్ష్యం చేసాయన్నారు. ప్రతీ గ్రామపంచాయతీలో రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి రైతుల అవసరాలను తీరుస్తున్నామని అన్నారు. తమ ప్రభుత్వ హయాంలో రైతులు రెండు పంటలను పండించుకుంటూ ఎంతో సంతోషంగా ఉన్నారని మంత్రి తానేటి వనిత అన్నారు.కార్యక్రమంలో తొలుత జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ నూతన చైర్పర్సన్ పి వి ఎల్ నరసింహరాజు, ఆరుగురు పాలకవర్గ సభ్యులు బ్యాంకు పురోగతి, పరపతి సంఘాల అభివృద్దే ధ్యేయంగా నిజాయితీతో పని చేస్తామని ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో పార్లమెంటు సభ్యులు కోటగిరి శ్రీధర్, శాసనమండలి సభ్యులు కోయే మోషెన్ రాజు, శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్, కారుమూరి నాగేశ్వరరావు,కొఠారు అబ్బయ్య చౌదరి, తలారి వెంకట్రావు, ఉన్నంమట్ల ఎలీజా, క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి సర్రాజు, ఉండి నియోజకవర్గ ఇన్చార్జ్ గోకరాజు రామరాజు, పాలకొల్లు నియోజవర్గ ఇన్చార్జి కౌరు శ్రీనివాస్, స్థానిక నాయకులు ఉన్నారు.

## జగనన్న కాలనీలను మోడల్ కాలనీలుగా తీర్చిదిద్దుతున్నాం



ఏలూరు, జులై 24, ప్రజాపాలన ప్రతినిధి: అన్ని మౌలిక వసతులతో జగనన్న కాలనీలను మోడల్ కాలనీలుగా తీర్చిదిద్దుతున్నామని, విమర్శలు మాని నిరుపేదలకు గృహాలు కట్టించి ఇచ్చే మహా యజ్ఞానికి నిర్ణయాత్మక సలహాలు అందించాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు కోరారు.స్థానిక జిల్లా పరిషత్ వసతి గృహంలో శనివారం మంత్రి రంగనాథ రాజు మీడియా ప్రతినిధుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చరిత్రలోనే కనీవినీ ఎరుగని రీతిలో భూ సేకరణ చేసి సుమారు 31లక్ష మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చి గృహాలు నిర్మించే కార్యక్రమం చేపడుతుంటే కొన్ని పత్రికలు లబ్ధిదారుల్లో అయోమయం, భయం సృష్టిస్తున్నాయని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే జగనన్న కాలనీలలో గృహ నిర్మాణాలు ఊపందుకున్నాయన్నారు. తొలివిడత 15 లక్షల 60 వేల గృహాలు చేపడుతున్నామని అన్నారు. వీటిలో సుమారు మూడు లక్షల 27వేల మంది ఆప్షన్ 3 ఎంపిక చేసుకున్నారని, వీరిలో ప్రతి 20 మంది లబ్ధిదారులకు ఒక అధికారిని నియమించి ఇల్లు కట్టించే కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. ప్రతి జగనన్న కాలనీ లేఅవుట్ కు మండల స్థాయి అధికారిని నియమించామన్నారు. మంత్రిగా తాను రాష్ట్ర వ్యాప్తంగా క్షేత్రస్థాయిలో జగనన్న లేఔట్ లలో జరుగుతున్న నిర్మాణ పనులను పరిశీలిస్తున్నానని, ఇప్పటికే పది జిల్లాలు పర్యటించడం జరిగిందని మంత్రి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ఎప్పటికప్పుడు గృహ నిర్మాణాల పై సమీక్షిస్తున్నారన్నారు.లక్షా ఎనభై వేల రూపాయలతో నిర్మించే గృహనిర్మాణానికి లబ్ధిదారులపై భారం పడకుండా సిమెంటు,ఐరన్ సబ్సిడీపై తక్కువ ధరకే అందిస్తున్నామని మంత్రి తెలిపారు. గత ముఖ్యమంత్రి సెంటు స్థలం కూడా ఇవ్వలేదని, పేదవాడి సొంత ఇంటి కలను నేటి ముఖ్యమంత్రి నిజం చేస్తున్నారన్నారు. 32 వేల కోట్ల రూపాయలతో జగనన్న కాలనీలో విద్యుత్, త్రాగునీటి పైప్ లైన్,అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, రహదారులు వంటి మౌలిక వసతులు కల్పించి అభివృద్ధి చేస్తున్నామన్నారు. లేఅవుట్ల వద్దకే సిమెంట్, ఇసుక, ఐరన్ అందించి ఆర్థికంగా వారి పై భారం పడకుండా చేయూతను అందిస్తున్నామని మంత్రి తెలిపారు. పేదవాడి సొంత ఇంటి కలను నిజం చేసే మహాయజ్ఞంలో మంత్రిగా తాను భాగస్వామిని అవ్వడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. గృహ నిర్మాణం పూర్తయితే ప్రతీ లబ్దిదారునికి సుమారు 15 లక్షల విలువైన ఆస్థి సమకూరుతుందని మంత్రి అన్నారు. తప్పుడు కథనాలు వద్దని, విమర్శలు మాని సలహాలు ఇవ్వాలని మంత్రి రంగనాథ రాజు కోరారు.

## బి.ఎస్పీ బలోపేతానికి కృషి - బి.ఎస్పీ జిల్లా ఇన్చార్జి గుంటూరు నాగేశ్వరరావు




**ఘంటశాల:** బహుజన సమాజ్ పార్టీ మచిలీపట్నం పార్లమెంటు అధ్యక్షునిగా ఘంటశాల మండలం కొడాలి గ్రామానికి చెందిన గుంటూరు నాగేశ్వరరావు నియమితులయ్యారు. ఈ సందర్భంగా శనివారం బందరు పార్లమెంటు అధ్యక్షులు నాగేశ్వరరావు మాట్లాడుతూ మచిలీపట్నం పార్లమెంటు అధ్యక్షునిగా బి.ఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు బి. పరంజ్యోతి నియమించి విజయవాడ రాష్ట్ర కార్యాలయంలో నియామక పత్రాన్ని అందించారన్నారు. అలాగే నాపై నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యతను పార్టీకి అనుగుణంగా నడుచుకుంటూ, బాబాసాహెబ్ డా. బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలతో, సమసమాజ నిర్మాణమే ధ్యేయంగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. నాకు ఈ అధ్యక్ష పదవి ఇచ్చినందుకు బి.ఎస్పీ జాతీయ అధ్యక్షులు మాన్యశ్రీ మాయవతి, రాష్ట్ర అధ్యక్షులు బి.పరంజ్యోతి, ప్రధాన కార్యదర్శి ప్రసాద్‌బాబుకి గుంటూరు నాగేశ్వరరావు కృతజ్ఞతలు తెలియజేసారు.

# కరోనా పరిమితుల నేపథ్యంలో నిరాడంబరంగా ద్వితీయ వార్షికోత్సవం

## గత రెండేళ్లలో లభించిన సహకారం మరువలేనిది

## మాననీయ బిశ్వ భూషణ్ హరిచందన్

## రాజ్ భవన్ అవరణలో మొక్కలు నాటిన గవర్నర్ దంపతులు

విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి: జూలై 24: ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గా రెండు సంవత్సరాలు పూర్తి చేయడం ఎంతో ఆనందంగా ఉందని రాష్ట్ర గవర్నర్ మాననీయ బిశ్వభూషణ్ హరిచందన్ అన్నారు. రాష్ట్ర ప్రజల నుండి లభించిన ప్రేమ, ఆప్యాయతలను ఎప్పటికీ మరచిపోలేనని వివరించారు. రాష్ట్ర ప్రధమ పౌరునిగా బాధ్యతలు స్వీకరించి రెండు సంవత్సరాలు అయిన శుభసందర్భంలో గవర్నర్ హరిచందన్, సుప్రవ హరిచందన్ దంపతులు రాజ్ భవన్ ప్రాంగణంలో శనివారం మొక్కలు నాటారు. కరోనా విపత్కర పరిస్థితుల కారణంగా అతి నిరాడంబరంగా కార్యక్రమాన్ని నిర్వహించగా కేవలం రాజ్ భవన్ అధికారులు, సిబ్బంది మాత్రమే పాల్గొన్నారు. కోవిడ్ పరిమితుల కారణంగా మరే ఇతర కార్యక్రమాలకు గవర్నర్ అంగీకరించలేదు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ గత రెండేళ్ళలో అటు రాష్ట్ర ప్రభుత్వం నుండి ఇటు రాజ్ భవన్ బృందం నుండి తనకు మంచి సహకారం లభించిందని అన్నారు. గత రెండు సంవత్సరాలలో రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర శాఖ చెట్ల పెంపకం, రక్తదానం వంటి కార్యక్రమాలలో పూర్వం ఉన్న అన్ని రికార్డులను అధికమించి కొత్త రికార్డులను నెలకొల్పిందని, కష్టతరమైన కోవిడ్ -19 మహమ్మారి సమయంలో కూడా ప్రజల కోసం వారు ఎంతో కృషి చేశారని అన్నారు. రక్తం అందుబాటులో లేకపోవటం వల్ల రాష్ట్రంలో ఏ ఒక్కరూ ప్రాణాలు కోల్పోకుండా చూసేలా రెడ్ క్రాస్ ద్వారా ప్రత్యేక కార్యక్రమాలను చేపడుతున్నారని స్పష్టం చేసారు. గవర్నర్ సంయిక్త కార్యదర్శి శ్రీ ఎ. శ్యామ్ ప్రసాద్, రాజ్ భవన్ అధికారులు, సిబ్బంది గవర్నర్‌ను కలిసి తమ అభినందనలు తెలిపారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర శాఖ ఛైర్మన్ డాక్టర్ ఎ. శ్రీధర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పరిదా తదితరుల గవర్నర్‌ను కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు.



## వేటపాలెం దత్తక్షేత్రం నందు గురు పౌర్ణమి ప్రత్యేక పూజలు



వేటపాలెం(ఒంగోలు) : గురువులను పూజించుట ఆచారంగా పాటించు, గురు పౌర్ణమి(వ్యాస పౌర్ణమి)ని పురస్కరించుకొని, వేటపాలెంలోని కొత్తపాలెం రోడ్డులో కల శ్రీ క్షిప్రప్రసన్న దత్తక్షేత్రం నందు, శ్రీ దత్తాత్రేయ స్వామి వారిని ప్రాతఃకాలంలోనే పంచామృతాలతో అభిషేకం చేసి ,అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవతా మూర్తులకు విశేషాలంకరణ చేసి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. అదేవిధంగా క్షేత్రము నందు గల, పంచ దత్తుల మండపంలోని, శ్రీ షిరిడి సాయి నాధుని మూల విగ్రహమునకు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. ఆలయపురోహితులు మూర్తి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్ధ ప్రసాదములు వినియోగము జరిగినది. ప్రభుత్వ నిబంధనల మేరకు, భక్తులు సామాజిక దూరం పాటిస్తూ, మాస్కులు ధరించి, శ్రీ దత్తాత్రేయ స్వామివారి ,అక్కల కోటయ్య, నరసింహ సరస్వతిల అనుగ్రహము పొందారు. ఈ సందర్భంగా సహస్ర నామావళి ,భజన కాలక్షేపము జరిగినది. కార్యక్రమంలో క్షేత్ర కన్వీనర్ కొల్లూరి ప్రమీలాదేవి, అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు ,దత్త పరివార్ మహిళ సభ్యులు మారుపాక లక్ష్మి, బండ్ల చంద్ర, చంద్రకళ ,గట్ట శివ, శ్రీలక్ష్మి ,ఊటుకూరి కాశీవిశ్వనాథ, విజయలక్ష్మి వాణి ,కుమారి తదితరులు పాల్గొన్నారు.

## బి.జె.పి. ఘంటశాల మండల కార్యవర్గ సభ్యునిగా - పోతన సీతారామస్వామి



**విశాలాంధ్ర -ఘంటశాల:** భారతీయ జనతా పార్టీ ఘంటశాల మండల కార్యవర్గ సభ్యునిగా శ్రీకాకుళం గ్రామానికి చెందిన పోతన సీతారామస్వామి శనివారం నియమితులయ్యారు. ఈ సందర్భంగా సీతారామస్వామి మాట్లాడుతూ అధిష్టానం నాకు అప్పగించిన బాధ్యతను తూచా పాటిస్తూ పార్టీ కోసం అహర్నిషలు పనిచేస్తాననీ, నా పై నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకు బి.జె.పి. అధిష్టానానికి సీతారామస్వామి కృతజ్ఞతలు తెలిపారు.

## పొగ కాలుష్యంతో..


# బేంబేలెత్తి పోతున్న... బెస్తపాలెం వాసులు.!

**- మూడు నెలల క్రితం మొరపెట్టుకున్నా పట్టించుకోని అధికారులు**

**- అనారోగ్య సమస్యలు పాలవుతున్న పలువురు ఆ ప్రాంతవాసులు**

**- మానవ హక్కుల కమిషన్ కు ఫిర్యాదు చేసిన ప్రజలు**





చీరాల(ఒంగోలు) : చీరాల బెస్తపాలెంలో సాంబశివ మెస్, ఆదిత్య నర్సింగ్‌హోమ్ ల, వెనకపక్క ఉన్న ఇంటినుండి వెలువడుతున్న పొగ కాలుష్యంతో, ఆ ప్రాంతవాసులు అనారోగ్యసమస్యల పాలై బెంబేలెత్తిపోతున్నారు. రవి స్వీట్స్‌షాప్ కి సంబంధించి, ఏర్పాటుచేసిన స్వీట్స్ తయారు చేసే పొయ్యి వలన, విపరీతంగా పొగ కాలుష్యం వెలువడుతుండటంతో, కళ్ళు మంటలు, ఊపిరితిత్తుల సమస్యలు వంటి పలు వ్యాధుల బారిన పడాల్సి వస్తుందని, ఆ ప్రాంతవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయమై మూడేళ్ళ క్రితం అధికారులకు ఫిర్యాదు చేయగా, రవి స్వీట్స్ షాప్ వారు, అక్కడి నుండి ఆ స్వీట్స్ తయారు చేసే పొయ్యి మారుస్తామని హామీ ఇచ్చారు. కానీ మార్చలేదు. తట్టుకోలేని స్థానికులు 3 నెలల క్రితం, మున్సిపల్ అధికారులకు మొరపెట్టుకున్నా, నేటికీ పట్టించుకున్న నాథుడే లేరు. దీంతో విసిగివేసారిన బెస్తపాలెం ప్రజలు మున్సిపల్ అధికారులతో పాటు, మున్సిపల్ నూతన పాలకవర్గ ప్రతినిధులకు అంతే కాకుండా, మానవ హక్కుల కమిషనర్ కు ఫిర్యాదులు పంపారు. ఆ స్వీట్స్ తయారుచేసే పొయ్యి అక్కడినుంచి తొలగించవలసిందిగా, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పోలుదాసు రామకృష్ణ, బెస్త పాలెంలో నివాసముంటున్న ప్రజలు ఆ ఫిర్యాదులో విజ్ఞప్తి చేశారు.

# నాటి విమర్శలే.. నేడు శాపాలు

విజయవాడ, జూలై 24, :పార్లమెంట్‌లో ప్రత్యేక హోదా అంటూ వైసీపీ హడావుడి చేస్తోంది. రెండేళ్ల మొద్దు నిద్ర తరువాత ఇపుడు గుర్తుకు వచ్చిందా ? అని సాటి పక్షాలు కూడా ఎకసెక్కం చేస్తున్నాయి. మరో వైపు రాజ్యసభలో అయితే విజయసాయిరెడ్డి అతి చేస్తున్నారు అన్న చర్చ కూడా ఉంది. ఆయన ఏకంగా డిప్యూటీ ఛైర్మన్ మీద కాగితాలు విసిరారు అన్న దాని మీద క్షమాపణలు చెప్పారు. ఇలా వైసీపీ పొద్దు ఎరగనట్లుగా చేస్తున్న ఈ విచిత్ర విన్యాసాన్ని అటు కేంద్రం పట్టించుకోవడంలేదు. ఇటు తెలుగు రాజకీయాల్లో కూడా హైలెట్ కాలేక అభాసుపాలు అవుతున్నారు అంటున్నారు. ఇంకో వైపు చూస్తూంటే కేంద్రం కూడా లైట్ గానే వైసీపీని తీసుకుంటోన్న పరిస్థితిని మనం చూస్తూనే ఉన్నాం. ప్రత్యేక హోదా అన్నది ముగిసిన అధ్యాయమని కేంద్ర పెద్దలు ఎన్నో సార్లు చెప్పారు. ఇక వరసపెట్టి సభలో అదే సమస్య మీద ఆందోళన చేస్తూ సభా కార్యక్రమాలకు అంతరాయం కలిగిస్తే కచ్చితంగా చర్యలకు కూడా కేంద్రం వెనకాడబోదు అంటున్నారు. మరో వైపు నాడు తెలుగుదేశం కానీ నేడు వైసీపీ కానీ కేంద్రం నుంచి రావాల్సిన నిధులను తెచ్చుకోకుండా గాలికి వదిలేశాయనే విమర్శలు ఉన్నాయి. ఇక ఏపీలో వైసీపీకి టీడీపీకీ అసలు పడదు, ఈ రెండు పార్టీలూ ఏ రోజూ ఒకే మాట మీద లేవు. నాడు పోలవరానికి నిధులు ఎక్కువ ఖర్చు అవుతాయని సవరించిన ప్రతిపాదనలను టీడీపీ ప్రభుత్వం ఆమోదించి కేంద్రానికి పంపితే ఇదే వైసీపీ నేతలు అంత అవసరం లేదని అన్నారని తమ్ముళ్ళు అంటున్నారు. పైగా నాడు ఆ నిధుల లెక్కలపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారని, నాడు కేంద్రం ఆ నిధులు ఇవ్వకుండా వైసీపీయే కుట్ర చేసిందని టీడీపీ వాళ్లు విమర్శిస్తున్నారు. ఇక ఇపుడు సవరించిన మేరకు 55 వేల కోట్ల రూపాయల నిధులను ఇవ్వాలని కేంద్రాన్ని పదే పదే కోరుతోంది. ఇపుడు టీడీపీ కిమ్మనడంలేదు. మరో వైపు రెబెల్ ఎంపీ రఘురామ రాజు అయితే పోలవరం ప్రాజెక్టులో అవినీతి చోటు చేసుకుంది అని ఫిర్యాదు చేస్తున్నారు. మరి ఆయన వెనక టీడీపీ ఉందని వైసీపీ వాళ్లు విమర్శలు చేస్తున్నారు. ఇలా ఏపీలోని రాజకీయం దారుణంగా తయారై ఒకరి మీద ఒకరు చాడీలు చెప్పుకుంటూ పోతే కేంద్రం ఎలా ? గౌరవిస్తుంది, ఎలా నిధులు ఇస్తుంది అన్న ప్రశ్న కూడా ఉంది. వీళ్ల వీళ్ల తన్నుకుంటుంటే కేంద్రం చోద్యం చూస్తూ తమకు ఎప్పుడు లాభం కలుగుతుందా ? అని ఎంజాయ్ చేస్తోన్న పరిస్థితే ఉంది. మరో వైపు చూస్తే మోడీ సర్కార్ మీద వైసీపీ పోరాటం వెనక చిత్తశుద్ధి కనుక ఉంటే టీడీపీని కూడా కలుపుకుని పోవాలి కదా అన్న మాట ఉంది. ఎవరికి వారు పార్లమెంట్ లో తామే ఆందోళన చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారు కానీ అక్కడ కేంద్ర పెద్దలు ఏపీని అసలు పట్టించుకోవడమే లేదని అంటున్నారు.

# వామ్మో..ఒకటో తారిఖు..!




విజయవాడ, జూలై 24, :అమ్మో... ఒకటో తారీఖా... వారం రోజులే ఉంది.. నిజానికి ఒకటవ తేదీ అంటే మధ్యతరగతి వర్గాలకు బెంబేలే. అలాగే బడుగు వర్గాలు కూడా ఆ డేట్ ని చూసి తెగ జడుసుకుంటాయి. నెలలో ఏ డేట్ కీ లేని ప్రాముఖ్యత దీనికి ఉంటుంది. మొత్తం నెల భారాన్ని అంతా ఈ ఒక్కరోజే మోస్తుంది. కొత్త భారాన్ని కూడా తెస్తుంది. అందుకే ఎవరైనా తలచుకుని మరీ వణికేది ఈ డేట్ ని చూసే. ఇపుడు ఇలాంటి బెంగా , కంగారూ ఏపీ ముఖ్యమంత్రి జగన్ కి కూడా పట్టుకుంది అంటున్నారు. సెటైరికల్ గా టీడీపీ నేతలు విమర్శలు చేస్తున్నా వాస్తవం చూస్తే మాత్రం అదే అంటున్నారు. జగన్ ఫస్ట్ వస్తోంది అంటే ఇబ్బందిగానే ఉంటోందిట. ఎపుడూ కటకటలాడే పరిస్థితే ఏపీది. జగన్ విషయం తీసుకుంటే ఆయన అధికారం చేపట్టి దాదాపుగా 26 నెలలు దాటింది. మొదట్లో జగన్ కి ఏపీ ఆర్ధిక పరిస్థితి పెద్దగా తెలిసేది కాదు, పైగా కొత్త ఉత్సాహం, దాంతో చేతికి ఎముక లేనట్లుగా పథకల పేరిట పంచుకుంటూ పోయారు. అంతే కరోనా మహమ్మారి ఎంటరై మొత్తం సీన్ రివర్స్ చేసి పారేసింది. ఆ తరువాత సెకండ్ వేవ్ కూడా వచ్చేసింది. దాంతో అసలే చితికి ఉన్న ఏపీ మరింతగా కునారిల్లిపోయింది. ఇక సీన్ చూస్తే ప్రతీ రోజూ కటకటగానే ఉంది. అక్షయ పాత్ర తెచ్చినా కూడా ఏపీ ఖజానాను ఎవరూ నింపలేని స్థితి ఉంది అంటున్నారు. ఏపీలో ప్రతీ నెలా ఉద్యోగుల జీత భత్యాలు, పెన్షనర్ల పెన్షన్లు వంటి వాటికే భారీ మొత్తాలు తీయాల్సి ఉంటుంది. ఇలా కనుక చూసుకుంటే కచ్చితంగా పది వేల కోట్ల దాకా ఫస్ట్ కి ఖర్చుకు డబ్బు అవసరం పడుతుంది. మరి వేయి కోట్లకే అప్పుల కోసం పరిగెత్తే సీన్ ఏపీలో ఉందిపుడు. అలాంటిది ఒకేసారి పదివేల కోట్ల ఖర్చు అంటే భరించడమే కష్టం. అలా ఊహించుకోవడం కూడా చాలా కష్టం. అందుకే క్యాలండర్ లో రోజులను చూసుకుంటూ వైసీపీ అదినేత జగన్ నిద్రలేని రాత్రులే గడుపుతున్నారు అంటున్నారు. జగన్ ముందూ వెనకా చూడకుండా హామీలు ఇచ్చేశారు. సరే వాటిని నెమ్మదిగా క్రమ పద్ధతిలో నెరవేరిస్తే బాగానే ఉండేది. కానీ హడావుడిగా ఒక్కో దాన్ని అమలు చేసస్తూ పోయారు. ఇపుడు వాటిని ఆపలేరు. అలాగని కొత్తగా రూపాయి పుట్టదు, ఇక సర్కార్ ఉద్యోగులకు జీతాలు ఆపుతూంటే చెడ్డ పేరు వస్తోంది. ఇక పదవీవిరమణ చేసి పెన్షన్ రాళ్ళ మీద బతికేవారికి వాయిదా వేస్తే అంతకంటే అపకీర్తి ఉండదు. మొత్తానికి చూసుకుంటే ఫస్ట్ రావడంతోనే ఖర్చులు అలా తన్నుకు వస్తూంటే బడ్జెట్ పద్మనాభంలా ఆర్ధిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి సతమతమవుతున్నారు. ఇక జగన్ కి సైతం ఇది తలకు మించిన భారమే అవుతుంది. తిప్పి తిప్పి చూస్తే ఇంకా ఇంటర్వెల్ కే సినిమా వచ్చింది. మొత్తం అయిదేళ్ళూ పూర్తి అయ్యేసరికి తలకు మించిన భారమా. ఏపీని ముంచే రుణ భారమా అన్నదే తేలాల్సి ఉంది. ఏజీ అక్షింతలు..రాష్ట్ర ప్రభుత్వం చేసే వ్యయంలో ప్రధానంగా రెండు పద్దులు ఉంటాయి. అవి రెవెన్యూ వ్యయం, పెట్టుబడి వ్యయం. చేసే ఖర్చులు ఆధారంగా ఈ పద్దులను ఖరారు చేస్తారు. ఇందులో తక్కువగా నిధులు కేటాయింపులు జరుగుతున్నప్పటికీ... పెట్టుబడి వ్యయానికే అధిక ప్రాధాన్యత ఉంటుంది. ఈ వ్యయం వల్ల సంపద సృష్టి ఉంటుందని, ఇది రాష్ట్రానికి, దేశానికి మేలు చేస్తుందని ఆర్ధిక నిపుణులు చెబుతారు. అయితే ఈ ఒక్క కారణాన్ని చూపిస్తూ రెవెన్యూ వ్యయాన్ని కూడా పెట్టుబడి వ్యయంగా చూపించడం రాష్ట్ర ఆర్ధికశాఖకే చెల్లింది. దీనిని అక్కౌంటెంట్ జనరల్ కూడా ఆక్షేపించడం, రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించడం గమనార్హం. ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్లో కూడా ఇదే వ్యవహారం వెలుగుచూసింది. లబ్దిదారులకు ఇచ్చే ఉచిత ఇళ్లు, మరికొంత బ్యాంకు రుణాలతో ఇచ్చే గృహాలకు రాష్ట్ర ప్రభుత్వం చేసే వ్యయాన్ని కూడా పెట్టుబడి వ్యయంగా చూపించారు. సంక్షేమ రంగానికి చెందిన ఈ ఖర్చు కేవలం రెవెన్యూ వ్యయం కిందకే వస్తుంది తప్ప పెట్టుబడి వ్యయంగా లెక్కించలేమని అక్కౌంటెంట్ జనరల్ అభిప్రాయపడడం గమనార్హం. ఇదే సమయంలో పెట్టుబడి వ్యయంగా ఉండాల్సిన ఫర్నిచర్, వాహనాలువంటివి రెవెన్యూ వ్యయంలో చూపించడాన్ని కూడా ఎజి కార్యాలయం ప్రశ్నించింది. 2021-22 వార్షిక బడ్జెట్లో వైఎస్ఆర్ గృహవసతికి కేటాయించిన నిధుల్లో 1,096 కోట్లను పెట్టుబడి వ్యయంగా చూపిరచారు. ఇవి పేదలకు ప్రభుత్వం కల్పించే సంక్షేమం మాత్రమే కావడం వల్ల ఈ నిధులను పెట్టుబడి వ్యయంగా చూపించేందుకు ఆస్కారం లేదని ఇతర అధికారులు కూడా అంటున్నారు.

# వివాదమవుతున్న బాలయ్య కామెంట్స్

హైద్రాబాద్, జూలై 24, :ఆయన నందమూరి వారి నట వారసుడు. ఆ ట్యాగ్ తో దాదాపుగా నాలుగు దశాబ్దాలుగా సినీ సీమను ఏలుతున్నారు. బాలకృష్ణ ఆవేశపరుడు అంటారు. అది వెండి తెర మీద బాగా పండుతుంది. అలా ఎమోషనల్ పాత్రలకు ఆయన పెట్టింది పేరుగా నిలిచారు. కొన్ని బ్లాక్ బస్టర్ హిట్లు కూడా కొట్టారు. అయితే సినిమా స్క్రిప్ట్ వేరు, రియల్ లైఫ్ వేరు. బాలకృష్ణ నిజ జీవితంలో కూడా సినిమా ఫక్కీలోనే భారీ డైలాగులు పేల్చుతారు. తీరి కూర్చుని వివాదాలు తెచ్చుకుంటారు. తాజాగా ఆయన చేసిన కొన్ని కామెంట్స్ చూస్తూంటే ఎవరికైనా బాధ, కోపం వస్తాయి. ఆరు పదులు దాటిన వయసు బాలయ్యది. అంతే కాదు, రెండు సార్లు రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన ఎమ్మెల్యే బాలకృష్ణ. భారత ప్రభుత్వం ఏర్పాటు చేసిన అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న గురించి ఆయనకు తెలియదా అన్నదే ఇక్కడ చర్చ. ఈ అవార్డుని ఎందరో మహనీయులు అందుకున్నారు. ఇంకా అందుకుంటారు. దేశ ప్రజలంతా కలసి ఇచ్చే అవార్డుగానే దీన్ని చూడాలి. అటువంటి ఉత్తమోత్తమైన అవార్డుని ఆయన తన కాలి చెప్పుతో సమానం అంటూ వివాదాస్పద వ్యాఖ్యలే చేశారు. మరి బాలకృష్ణ వయసు కానీ అనుభవం కానీ ఇంతేనా అన్న మాట అయితే అందరి నోటా వస్తోంది. ఎన్టీయార్, ఏయన్నార్ లకు ఒకేసారి అరవై దశకం చివరలో పద్మశ్రీ పురస్కారాన్ని కేంద్రం అందించింది. ఇది కూడా ఉన్నతమైన పౌర పురస్కారమే. ఇదే వరసలో సమున్నతమైనది భారతరత్న. మరి పద్మశ్రీ కూడా తన తండ్రికి వద్దా అన్నది బాలకృష్ణ జవాబు చెప్పాలి. ఇక బాలయ్య ఒక కుమారుడిగా తన తండ్రి ఆర్జించిన కీర్తికి తగిన విధంగా భారతరత్న అవార్డు రాలేదు అన్న బాధ ఉండవచ్చు. దాన్ని ఎవరూ కాదనలేదు. ఆ మాటకు వస్తే ఈ రోజుకీ కనీసం పద్మశ్రీ కూడా రాని మేటి కళాకారులు ఎంతో మంది ఉన్నారు. అలాగని అవార్డులను ఎవరైనా తూలనాడుతారా. ఒక్కోసారి దక్కవచ్చు, పోవచ్చు. అంతే తప్ప వాటి విలువ భారతదేశం మొత్తం ఔన్నత్యంతో సమానమైనది అని అంతా అంగీకరిస్తారు. ఒక వైపు కుమారుడు లోకేష్ సరిగ్గా ఎదిగిరాక చంద్రబాబు ఇప్పటికే సతమతమవుతూ ఉన్నారు. ఇపుడు తన పార్టీ ఎమ్మెల్యేగా ఉన్న ఎన్టీయార్ తనయుడు బాలకృష్ణ ఇలా వివాదస్పదమైన వ్యాఖ్యలతో తన పరువునే కాదు, టీడీపీది కూడా తీసస్తూంటే చంద్రబాబు చూస్తూ ఉండాల్సిందేనా అన్న మాట అయితే ఉంది. టీడీపీ ఎందుకు ఓడిపోయిందో తనకు తెలియదు అని ఇప్పటికి కొన్ని వందల సార్లు చంద్రబాబు అంటూ ఉంటారు. తన వాళ్ళను ఒక్కసారి ఆయన చూసుకుంటే ఈ ప్రశ్నకు జవాబు అదే లభిస్తుంది. ఇక బాలకృష్ణ ఈ కష్టసమయంలో టీడీపీకి అండగా ఉండాల్సింది పోయి బరువుగా మారడం పట్ల తమ్ముళ్ళు కూడా బాధపడుతున్నారు. మొత్తానికి ఒక్క బాలయ్య చాలు అన్నట్లుగా టీడీపీలో సీన్ ఉంది

# ఉప్పు మరియు ఆవనూనె ఉపయోగించి పళ్ళు శుభ్రం చేయడం ఎలా?




వృద్ధాప్యం మరియు సుదీర్ఘ ఉపయోగం కారణంగా దంతాలలో ఎనామెల్ ప్రభావితమవుతుంది. అందువల్ల వారికి ప్రత్యేక శ్రద్ధ అవసరం. దంతాలను శుభ్రంగా ఉంచడానికి కొన్ని ప్రాథమిక నియమాలు ఉన్నాయి. అంటే రోజుకు రెండుసార్లు పళ్ళు తోముకోవడం మరియు మీ పళ్ళు తెల్లగా మరియు బలంగా ఉండే ఆహారాన్ని తినడం. మనలో చాలా మంది బయట మార్కెట్లో లేదా షాప్స్ లో కొన్న టూత్‌పేస్టులను ఉపయోగిస్తుండగా, కొందరు నోటి ఆరోగ్యాన్ని కాపాడటానికి ఇంట్లో తయారుచేసిన ఉత్పత్తులను ఉపయోగిస్తున్నారు. కానీ చాలా కాలం క్రితం ప్రజలు ఆవ నూనె మరియు ఉప్పు ఉపయోగించి పళ్ళు శుభ్రం చేసేవారు. ఈ రెండు ఉత్పత్తుల కలయిక దంతాలను బాగా శుభ్రం చేయడానికి సహాయపడుతుంది. దంత సమస్యలకు కారణాలు దంతాలపై పసుపు మరకలు మాత్రమే కాకుండా, దంత క్షయం, చిగుళ్ళ రక్తస్రావం మరియు వాపు కూడా ఈ రోజుల్లో దంతాలకు సంబంధించిన సమస్యలుగా కనిపిస్తాయి. ఈ దంత సమస్యలకు కొన్ని సాధారణ కారణాలు ఉన్నాయి. అవి, లి చక్కెర మరియు ప్రాసెస్ చేసిన ఆహారాన్ని అధికంగా తీసుకోవడం. లి దంతాలను సక్రమంగా శుభ్రపరచడం మరియు నోటి ఆరోగ్యం సరిగా ఉండదు లి దంతాలను శుభ్రపరచడంలో క్రమరహిత పరిస్థితి మరియు దంత పరీక్షలో ఆలస్యం. లి అధిక పొగాకు వినియోగం. లి అధిక సాంద్రత కలిగిన నీరు తీసుకోవడం. పైన పేర్కొన్నవి కొన్ని సాధారణ కారణాలు అయితే, దంత క్షయం కోసం ఇంకా వివిధ కారణాలు ఉన్నాయి. జుట్టు నుండి చెమట వాసన, దుర్వాసన వదిలించుకోవటానికి సులభ చిట్కాలు ఇక్కడ ఉన్నాయి ఆవ నూనె మరియు ఉప్పు దంతాలపై మరకలను వదిలించుకోవడానికి మరియు చిగుళ్ళను శుభ్రం చేయడానికి చాలా కాలంగా అనుసరిస్తున్న పరిష్కారాన్ని ఇప్పుడు పరిశీలిస్తాము. ఉప్పు దంతాలపై మరకలను తొలగిస్తుంది మరియు దంతాలను ప్రకాశవంతం చేస్తుంది. ఇది ఫ్లోరైడ్ యొక్క సహజ మూలం. ఇది దంతాలు మరియు చిగుళ్ళకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఆవ నూనె చిగుళ్ళను బలపరుస్తుంది మరియు మచ్చలను సరళమైన పద్ధతిలో తొలగించడానికి సహాయపడుతుంది. ఈ మరకలు సాధారణంగా చిగుళ్ళపై సూక్ష్మక్రిముల వల్ల కలుగుతాయి. ఆవ నూనెతో నోరు శుభ్రం చేసుకోవడం ఈ కొవ్వులో కరిగే బ్యాక్టీరియాను బయటకు తీయడానికి మరియు చిగుళ్ళలో రక్తస్రావం జరగకుండా సహాయపడుతుంది. ఉప్పు మరియు ఆవ నూనె రెండింటి వాడకం చిగుళ్ళలో మంటను తగ్గిస్తుంది మరియు రక్తస్రావాన్ని నియంత్రిస్తుంది. డైట్ లో ఉన్నప్పుడు 10 ప్రమాదకరమైన విషయాలు మీకు తెలుసా? ఉపయోగించే విధానం లి మీరు చేయాల్సిందల్లా చిటికెడు రాళ్ళ ఉప్పు లేదా మీకు అసౌకర్యంగా ఉంటే నునుపైన సాల్ట్ తీసుకోవాలి. లి సాల్ట్ కి కొద్దిగా ఆవ నూనె జోడించండి. లి అవసరమైతే మీరు ఈ మిశ్రమానికి చిటికెడు పసుపును జోడించవచ్చు. లి ఈ మిశ్రమాన్ని చిగుళ్ళపై వేసి తేలికగా మసాజ్(రుద్దాలి) చేయండి. రెండు నిమిషాలు నిరంతరం మసాజ్ చేసి, తరువాత కొద్ది నిమిషాలు నోరు మూయండి. లి తర్వాత మీ నోటిని గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోండి. ఈ పద్ధతిని నిరంతరం అనుసరించండి. %ఎఱసవశీ ౣశ్రీఖఎవతీ అం శ్రీశ్రీుఎఱఅస్త్ర%. శరీరం నుండి కొవ్వు మరియు విషాన్ని తొలగించడానికి శక్తివంతమైన పరిహారం గమనిక మీకు అధిక స్థాయిలో దంత నష్టం ఉంటే దంతవైద్యుడిని సంప్రదించడం మంచిది. మీరు అతని సిఫారసుపై ఈ మిశ్రమాన్ని ఉపయోగించవచ్చు.



## ప్యాకెట్ పాలను వేడి చేయకుండా తాగుతున్నారా..?

ప్రశ్న: ప్యాకెట్లలో వచ్చే పాశ్చరైజ్డ్ పాలను వేడి చేయకుండా తాగడం వల్ల ఆరోగ్యానికి ఏదైనా ఇబ్బంది కలుగుతుందా?

డాక్టర్ సమాధానం: కొలై, సాల్మొనెల్లా, లిస్టీరియా మొదలైన హానికారక సూక్ష్మజీవులను చంపివేయడానికి పాలను ఎక్కువ ఉష్ణోగ్రత వద్ద, కొద్ది సేపు వేడి చేసి వెంటనే చల్లార్చి ప్యాక్ చేస్తారు. దీనిని పాశ్చరైజ్డ్ పాలు అంటారు. ఇలా పాశ్చరైజ్ చేసిన పాలను ప్యాక్ చేసిన సమయం నుంచి నాలుగు డిగ్రీల సెల్సియస్ వద్ద రెఫ్రిజిరేటర్‌లో నిల్వచేస్తే కనీసం రెండు రోజుల పాటు సురక్షితంగా ఉంటాయి. సరైన ఉష్ణోగ్రతలో నిల్వ ఉంచి, పాశ్చరైజ్ చేసిన పాలను మొదటి నలభై ఎనిమిది గంటల్లో కాచకుండా వాడినా ఎటువంటి ఇబ్బందీ ఉండదు. కానీ, ప్యాకింగ్ చేసిన సమయం నుంచి మన ఇంటికి చేరే వరకు సుమారు నాలుగు గంటల కంటే ఎక్కువ సేపు పడుతుంది. ఆ పాలు అతి చల్లని ఉష్ణోగ్రతలో కాకుండా గది ఉష్ణోగ్రత వద్ద ఉంటాయి కాబట్టి ఆ పాలను మళ్లీ కాచి లేదా వేడి చేసి వాడడమే మంచిది.

## మీకు ఎప్పుడూ జలుబు చేసినట్లు అనిపిస్తుందా?

